R. No. M. 3152.

8 పేజీలు అర్ధణా.

జమీన్ రైతు

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిపక్షం చదువు కోవాలె, ఆనాడు—

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8	శుక్రవారము 17—9—37.	సంచిక 38

జమీందారీ పరిస్థితుల విచారణసంఘ తీర్మానము

"జమీందారు-రైతు" సంబంధముల గురించి విచారణచేసి, చట్టనిర్మాణమునకు అవసరమగు సూచనల నొసంగుటకుగాను శాసనసభ్యుల విచారణసంఘమును నియమింపవలెనని 10 తేదీన మద్రాసు కౌన్సిలులో రెవిన్యూమంత్రి గౌ॥ టి. ప్రకాశంపంతులుగారు తెచ్చిన క్రింది తీర్మానము చర్చకువచ్చెను.

తీర్మానము.


"జమీందారీలలోను, ప్రొప్రైటరీ ప్రాంతములలోనుగల వ్యవహారపరిస్థితుల విచారణచేసి తత్సందర్భమున తగినట్టి చట్టనిర్మాణ మవసరమైనయెడల ఆవిషయమై నివేదించుటకు ఒక విచారణసంఘమును నియమించవలెననియు, అందు కౌన్సిలునుండి ముగ్గురు, అసెంబ్లీనుండి 6 గురు సభ్యులుండవలెననియు, ఆవిచారణ సంఘమువారు ఇతర విషయములతోపాటు ముఖ్యముగ యీ క్రిందివిషయముల గురించి నివేదింపవలెను. (1) భూస్వామికిని రైతునకును గల న్యాయశాస్త్ర సంబంధములు (2) శిస్తుబకాయిల్లు, రెమిషనులు (3) సర్వే, హక్కులనిర్ధారణ, న్యాయమగు శిస్తునిర్ణయము (4) శిస్తులుగాక అధనముగ రైతులనుండి వసూలుచేయబడు ఇతరపన్నులు (5) గ్రామముల పరిసరములగల ప్రకృతసిద్ధమగు వస్తుసముదాయమును గ్రామస్థులెంతవరకు స్వంతమునకును, వ్యవసాయమునకును ఉపయోగించుకొనవచ్చును (6) ఇర్రిగేషన్ వనరుల సంరక్షణ."

పై తీర్మానమును గౌ॥ ప్రకాశంగారు ప్రతిపాదించుచు రైతులకును జమీందారులకును గల సంబంధముల సంతృప్తికరముగ పరిష్కరించి ఉభయపక్షములమధ్య శాశ్వతమగు అన్యోన్యభావమును యేర్పరచుటకు యీ తీర్మానము కొనివచ్చెననియు శాసనసభవారీ విషయమున చర్యదీసుకొనవలెనని వచ్చో జమీందారీ రైతుసమస్యలగురించి సంపూర్ణమును, ప్రామాణికమును అగు నివేదికయొకటి అవసరమనియు, ఇందుకు సంబంధించిన విషయముల నన్నిటిని సేకరించి సభవారికి నివేదించుటకుగాను యీ విచారణసంఘ మవసరమనియు, ప్రస్తుతము జమీందారులపై అక్రమచర్యల గురించియు, తమకు రావలసిన శిస్తులుగాక, ఇంకను అనేకపీడలవిధించి బాధించుచున్నారు. ఆ అనేకఫిర్యాదులు వచ్చుచున్నవనియు, జమీందారులుకూడ తమకు శిస్తులు సరిగ వసూలగుటలేదని ఫిర్యాదులు చేయుచున్నారనియు తెలిపిరి, జమీందారీపద్ధతిని పూర్తిగ తీసివేయవలెనని దేశములో గొప్ప యాందోళన జరుగుచున్నదనియు, జమీందారులకును, రైతులకును మధ్య యిట్టి స్పర్థల వ్యాపింపనిచ్చుట దేశముక్షేమాత్రము మంచిదిగాదనియు, ప్రస్తుత మీ రాష్ట్రమున 1500 మంది జమీందారీలు గలవనియు, యీ జమీందారీ గ్రామములలో వున్న జనసంఖ్యగాని, రైతులసంఖ్యగాని సరిగ తెలియలేదనియు, 330 లక్షల యకరముల సాగు యోగ్యమగు భూమికలదనియు, జమీందారులు ? కోట్లు శిస్తు వసూలు చేయుచున్నారనియు, కాని ప్రభుత్వమువారికి వీరు చెల్లించుమొత్తము 47 లక్షలకంటె ఎక్కువలేదనియు, ఇంతముఖ్యమగు విషయమునుగురించి చర్యతీసుకొనుటకు ముందు విషయమును సమగ్రముగ తెలుసుకొనుట అవసరమనియు తెలిపిరి.

రైటుఆనరబుల్ శ్రీనివాసశాస్త్రిగారు మాట్లాడుచు శాసనసభ్యులుగల విచారణ సంఘము కంటె జమీందారు ప్రతినిధులును రైతుప్రతినిధులును ఇతరులునుగల సంఘమును నియమించి, న్యాయపరిపాలనయందు చెప్పుకొనదగు అనుభవముగల ఏన్యాయమూర్తినో అధ్యక్షునిగ నియమించి, వీరి సిఫార్సులు గమనించి చట్టనిర్మాణమునకు పూనుకొనుట మంచిదని సూచించిరి. సర్. కె. వి. రెడ్డినాయుడుగారు మాట్లాడుచు జమీందారీ రైతుసమస్య చాల క్లిష్టమైనదనియు, ఇరిగేషన్ వనరులను మరమ్మతుచేసి మంచిస్థితియందుంచు విషయమున, ఇటీవల సవరణచట్టమందు గావింపబడిన యేర్పాటులు, రైతుల క్షేమాత్రమును లాభకరముగా లేవనియు, ప్రభుత్వమువారు తమంతతామే వాటిని మరమ్మతుగావింపి, ఖర్చులను రైతుల నుండియు, జమీందారు వద్దనుండియు, వసూలు చేసుకొనుటకు అధికారముండవలెననియు, శిస్తు నిదానముల పరిష్కారమునకు 'రెంటు కోర్టు' స్థాపన పద్ధతి యుక్తమనునది అనుమానమని

మిగిలినది 8-వ పేజీలో చూడుడు.

"కల్లు బంగి సారాయి త్రాగువాని ఖర్మము చూడండి"



"అమ్మా! ఎందుకీలా ఏడుస్తావు?"

"సామీ! నామొగుడు పొద్దస్తం గుత్తాన్నిచంపి బండి తోలి రు 1—4—0 సంపాయించి సాపాల్లు సారాతాగి యీడులో పడిపోయినాడ్. జేబీలోచూస్తే పావలామిగ్లిఉంది. బిడ్డల్కి మాకీ మద్దాణ్ణుండి గంజీలేదు. చలికాలం బిడ్డల్కి గుడ్డగిడ్డలేదు. ఈపావలా డబ్బుల్తో ఘోడాకీ ఘాస్, కుల్థీ; ముగ్గురుబిడ్డల్కి, మాకీ ఖానా- రైసాకర్నా రాజాజీ? రోజ్ రోజ్ ఇదేమాదిరి"

"అమ్మా! తొందరపడకు త్వరలోనే గాంధిమహాత్ముని దయవల్ల మీకు శాపవిమోచన కలుగుతుంది"

"హా! రాజా! ఎప్పుడు? ఎప్పుడు??"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశం

12, 13 తేదులలో విజయవాడలో డాక్టర్ పట్టాభి సీతారామయ్య గారధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశమున క్రింది తీర్మానములు గావించబడెను.



డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు. ఆం. రా॥ కాంగ్రెసు సంఘాధ్యక్షులు.

(1) కాబూలీలు ఆంధ్రదేశమున పెట్టుబడి పెట్టుటవలన ప్రజలకుగల యిబ్బందులను రాష్ట్రీయ సంఘపు మెంబర్లు, ఇతర కాంగ్రెసుసభ్యులును స్వయముగ విచారించి ఆంధ్రరాష్ట్ర సంఘమునకు తెలుపవలెనని తీర్మానించిరి.

జమీందారీ రైతుల గురించి.

(2) మదరాసు రెవిన్యూమంత్రిగారు జమీందారీ రైతులయొక్క యిబ్బందులను గురించి విచారించుటకు గాను యేర్పాటుచేసిన విచారణసంఘము పట్ల అభినందనము సల్పుచును, రెవిన్యూ విషయముల గురించికూడ యీకమిటీవారు విచారణ చేయవలెనని కోరిరి.

(ఎ) పన్నులు, అక్రమముగ హెచ్చుగనుండు ప్రదేశములలో వాటిని తగ్గించుటకు దావాలు వేయుపద్ధతిగాక రెవిన్యూ సెటిల్మెంటు ఆఫీసర్లయొక్క కార్యనిర్వాహకాధికారరీత్యా తగ్గింపు చేయుటకు అవకాశము కల్పించవలెను.

(బి) పన్నులబకాయీల్లు, పోరంబోకుల హక్కులు, ఖచితముగ రాబోవు శాసనమందు ప్రచారము చేయవలెను.

(సి) భూమిపట్టాలు ఎప్పటికప్పుడు సవరించునప్పుడు, పట్టాదారులకు అందజేయునట్లు గవర్నమెంటు ఉద్యోగులకు అధికారము యివ్వవలెను. ఈవిషయమై గవర్నమెంటు కమిటీవారితో తోడ్పడుటకు (1) [illegible] (2) ఆచార్య రంగా (3) వేమవరపు రామదాసు (4) యన్. వెంకట్రామానాయుడు (5) ఆర్. బి. రామకృష్ణరాజు గారలు గల ఒక ఉపసంఘము నియమింపబడెను.

గవర్నర్ల జీతాలు.

(3) గవర్నర్లు, వైస్రాయిలు జీతములను మానికి ఎక్కువగా తగ్గించుకొనవలెననియూ, [illegible] క్రొత్త [illegible], 25 వేల రూపాయలు, క్రొత్త [illegible] 28 వేల [illegible] [illegible] ఆడికేస [illegible]

రాడీగార్డులు ఎత్తివేయవలెననియూ, కాంగ్రెసు మీద నెలకు 10 వేలరూపాయలు మించకూడదనియూ, విందుభత్యాలు సగమునకు తగ్గించవలెననియూ,

వైస్రాయిగారు ప్రతినెలకు రు 0-8-0 జీతము, రు 2½ భత్యములను పొందుచు, సాలుకు మొత్తంమీద రు 26 లక్షలు పొందుటంతకేగనక యుండవలెనియూ,

పెద్దఉద్యోగస్థుల జీతములను భత్యములను తగ్గించుకొనవలెననియూ, తీర్మానించిరి.

(4) ప్రత్యేకఆంధ్రరాష్ట్రము వేర్పాటు చేయవలెనని.

(5) జుడిషియల్, ఎగ్జిక్యూటివ్ శాఖలను వేరు చేయు విషయమై ప్రధానమంత్రిగారు అసెంబ్లీలో తెలిపిన ప్రతికూలాభిప్రాయమును పునరాలోచించుకొని, వెంటనే వేరుచేయుపద్ధతిని అవలంబించవలెనని తీర్మానించిరి.

(6) కాంగ్రెసుమంత్రులు సంచారముచేయునప్పుడు కలెక్టరు మొదలగు ఉద్యోగస్థుల ఇండ్లలో దిగుటగాని, వారి ఆతిథ్యము స్వీకరించుటగాని కాంగ్రెసు సూత్రమునకు విరుద్ధముగా నున్నందున కాంగ్రెసు మంత్రులును, సెక్రటరీలు అసెంబ్లీ కౌన్సిలు సభ్యులును అట్లు చేయకూడదు.

(7) మునిసిపల్ ఎన్నికలలో అభ్యర్థులను నిలుపుటకు పట్టణ శిబిరుబోర్డు సలహాసంఘముగను జిల్లా శిబిరుబోర్డు నిర్ణయ సంఘముగను, రాష్ట్ర శిబిరుబోర్డు అపీలు సంఘముగను,

జిల్లాబోర్డు వగైరా సంస్థలకు అభ్యర్థులను నియమించుటలో

జిల్లాశిబిర్ బోర్డు నిర్ణయసంఘముగను, రాష్ట్ర శిబిర్ బోర్డు అపీలు సంఘముగను వుండునని తీర్మానించిరి.

(8) మునిసిపల్ స్కావెంజర్లకు ప్రావిడెంటు ఫండు, సెలవు వగైరా వసతులు కల్గింపవలెను.

(9) రైతులకు తమ కుటుంబ పోషణమునకు కలయు ఆదాయమును మినహాయించి అంతకు పైగా వచ్చు వ్యవసాయపుభూములపై కనీసము 5 యకరముల మాగాణి, 10 యకరముల మెట్ట పైరు భూములకు లోబడినవారికి పన్నులుండకూడదనియు అంతకు మించినవారికి ఆదాయము బట్టి పన్నువిధించవలెననియు తీర్మానము గావించిరి.

(10) యానాదులను క్రిమినల్ ట్రైబ్సు నుండి ప్రభుత్వంవారు తొలగించవలెను.

(11) గ్రామములందలి రైతుల ఆర్థికస్థితిని తెలిసికొని 5 సం॥ ప్లానును తయారుచేయుటకు ప్రభుత్వంవారు వెంటనే సమగ్రముగ విచారణను ప్రారంభించవలెను.

మరికొన్ని తీర్మానములు గావించబడెను.

కావలి తాలూకా గ్రామోద్యోగులకు విజ్ఞప్తి.

మనసంఘమునకు పర్మనెంటు అధ్యక్షులు శ్రీ కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారు దయచేసి దాదాపు 2 మాసములు జరిగెను మనతాలూకా గ్రామోద్యోగులకెల్లరు చేరిన సమావేశమొక్కటి యైనను జరుగకుండుట శోచనీయము. మనకు జవాబ్దారియొక్కటయున్నను, లక్ష్యకటికిమనకు కలిగియున్నది కదా. ఉత్తరకాలమునకూడ జవాబ్దారి హెచ్చుట కవకాశమున్నదేగాన మనము ప్రయత్నింపనిదే జీతము హెచ్చుట కవకాశముండ బోదు. మనపనులను క్రమముగా మనము నెరవేర్చుచు మనశేరబాభివృద్ధిని గురించి మన మెల్లరము సంఘీభావముతో శక్తిగంచనలేక ప్రభుత్వమువారికి విన్నవించవలయుననిన, మనలో యీ పురోగమనముతో నిమిత్తము లేకనే కుటుంబ పోషణ జరుగుచున్నను, జరుగకున్నను గ్రామోద్యోగులెల్లరు ఉదార బుద్ధితోనున్ను, పట్టుదలతోను, సంఘములకు వలయు విధమున తోడ్పడినగాని యీసంఘము దినాదినాభివృద్ధి గాగాంచి కోడి సంఘములకు బాసటయై నిలువజాలదు. మూడు మాసములకు 0-8-0 ల స్వల్ప చందాలను ప్రతిగ్రామోద్యోగియును చెల్లించవలెను. సంఘమునకు సంబంధించిన అన్నిఖర్చులకున్న ద్రవ్యము చేకూరగలదు ప్రతివారికిన్ని పత్రికలద్వారా తెలుపబడగలదని ఎక్కువ ప్రయోజనముండవలసియున్నది. దీర్ఘకాలము పట్టుటకు సంభవించకలదను కారణమున సమావేశపు దినమును యికముందు రాబోవువారమున జమీన్ రైతు పత్రికలో తెలుపబడునుగాన సదరు తేదిని గమనించుచూ పరిసరగ్రామములందలి, గ్రామ మునసబులకున్న, కరణములకున్న తెలపి అదినము గ్రామోద్యోగులెల్లరు కావలికి ఆరుదెంచి మనము నిర్ణయించుకొనిన స్వల్పచందాధనమును చెల్లించి, సభను జయప్రదముగా జరుపునని నమ్ముచున్నాను. నెల్లూరు, కోవూరు తాలూకాల గ్రామాధికార్ల తోడ్పాటులేనిదే జిల్లాసమావేశం [illegible] గనుక ఆతాలూకాల గ్రామోద్యోగులు వెంటనే సభచేసి జిల్లా సంఘసమావేశ మునకు తేదియున్ను, స్థలమున్ను నిర్ధారణచేసి తెలుపుదురనికోరుచున్నాను.

చుండి సుబ్రహ్మణ్యం,

కావలి తా॥ గ్రామసంఘ కార్యదర్శి.

జూబిలీ ఆసుపత్రి డాక్టరు క్వార్టర్సు

మునిసిపాలిటీవారు తాళములు పగుల గొట్టి స్వాధీనపరచుకొనుట.

నెల్లూరు మునిసిపాలిటీవారి జూబిలీ ఆసుపత్రి పర్మనెంటు లేడీ డాక్టరు మాథ్యూస్ గారు గత నెల మొదటివారంలో సస్పెండు చేయబడి కొన్ని తప్పిదములకు విచారణ జరుగుచున్నది. 26-8-37 తేదీని అక్టింగు డాక్టరు మిస్. యం. అప్పల నరసమ్మగారు చార్జి నైకొనిరి. పాతడాక్టరు క్వార్టర్సు ఖాళీచేయనందున క్రొత్తఆమె ఆసుపత్రి వెలుపల వుండవలసి వచ్చెను. ఈనెల 11 తేదీన కమీషనరు గారు వెంటనే క్వార్టర్సును ఖాళీచేయమని పాతడాక్టరుగారికి వుత్తర్వు పంపిరి. 13 తేదిన మాథ్యూస్ గారు రిజిస్టరు పోస్టుద్వారా తాను క్వార్టర్సు ఖాళీచేయుటకు వీలులేదనియు, ఆమె వున్నప్పుడుగాని, లేనపుడుగాని కమీషనరు క్వార్టర్సును స్వాధీనపరచుకొనినచో కలుగు నష్టమునకు జవాబుదారిగా నుండుననియు కమీషనరుగారికి తెలిపెను. క్వార్టర్సులో చేరకూడదని క్రొత్తడాక్టరుకుకూడా తెలిపెను. మాథ్యూస్ గారి జాబు కాపీ 13 తేది కమీషనరుగారికి చేరినవెంటనే మరొక వుత్తర్వును మాథ్యూస్ గారికి పంపి 15 తేది ఉదయంలోపుగ క్వార్టర్సు క్రొత్తడాక్టరమ్మకు స్వాధీన పరచనిచో, అవసరచర్యనైకొని క్వార్టర్సు స్వాధీనపరచుకొనుదుమని తెలిపెను. 15 తేది వుదయం వరకును మాథ్యూస్ గారు ఖాళీచేయనందున కమీషనరుగారి వుత్తర్వుపైనను మునిసిపల్ ఓవర్సియరు శ్రీనివాసాచారిగారు గారిరుమనసబును వెంటబెట్టుకొని తలుపులు తెరచి క్వార్టర్సును క్రొత్త డాక్టరు మిస్. యం. అప్పలనరసమ్మగారి స్వాధీనపరచిరి. మాథ్యూస్ గారి సామానులను ఒక కొట్టులోవేసి భద్రముచేసి సీలువేసిరి.

—ఇం. సు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

అసలు 1937 సం॥ నె 212 వ.

అరవభూమి రాగమ్మ పురప్ మీనమ్మ—వాది.


నాయుడు కోటారెడ్డి ... ప్రతివాది.

యీనెంబరులో వాదిపేరటికి ప్రతివాది వ్రాయించియిచ్చిన జీవనాంశం ఖరారునామాను బట్టి వాదికి ప్రతివాదివల్ల చేరవలసిన జీవనాంశములు వడ్డీలు చేరి రు 351—12—8 లు రాబట్టుకొనుటకు దావాచేయబడినది. సదరుదావా రిజిస్టరు కాబడి ప్రతివాదికి నోటీసు నిమిత్తం 21-6-37, 26-7-37 తేది వాయిదాపడి నోటీసులు పంపబడినను ప్రతివాది డిక్రీని ఆలస్యము చేయవలయునని నోటీసులు తీసికొనియుండలేదు. అందుచేత దావా నోటీసు ప్రతివాదికి subservice ద్వారా పంప కోరి వాది పిటిషన్ పెట్టుకొన్నందున ఆ ప్రకారం వుత్తర్వు కాబడినది. మరిన్ని యీ విషయము యీ వార్తాపత్రికలో ప్రచురణము చేయవలసినట్లు కూడా వుత్తర్వు కాబడియున్నది. కాబట్టి యిపుడు యిందుమూలకము తెలియజేయడమేమనగా యీ 1937 సంవత్సరం సెప్టెంబరు నెల 28 తేదీకి యీ దావా వాయిదావేయబడియున్నది. ఆ తారీఖున పగలు 11 గంటలకు ప్రతివాది కోర్టులో హాజరై దావా వాజ్యముకు జవాబు చెప్పుకోనియెడల తేదియందలి పతివాది పరోక్షమందు దావా తీర్మానించబడును.

యం. వి. రాఘవాచార్యులు,

వాది ప్లీడరు.

మదనకామేశ్వర లేహ్యాం



బలహీనుల పాలిటి సంజీవి. క్షేమము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని వారించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము. 2 డబ్బీలుదాలును. 20 తులములు డబ్బీ రు. 1—4—0.

రోజాపుష్ప లేహ్యము

[illegible] ఖండించి కాలజేతగును [illegible] 15 తులముల డబ్బీ రు.0—10—0 ఇంకా అనేక ఔషధములు గలవు. కోరిన క్యాటలాగు యుచితముగాపంపెదము. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

పి. వి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద వైద్యశాల, [illegible] నెల్లూరు జిల్లా.

నెల్లూరుజిల్లా కవసరమగు జలాశయములు.

సోమశిల ప్రాజెక్టు

సుమారు 30 సంవత్సరములనాడు ఆత్మకూరు తాలూకా తల్లూరు పోలుకిల గ్రామములమధ్యన రాబడి పెన్నానదికి అట్టడికట్టి కొన్నికోట్ల ఘన అడుగులనీరు నిల్వచేసి దానివలన వరదపటు తాలూకాలగు ఆత్మకూరు, ఉదయగిరి, రాపూరు వగైరాలు సహితం నెల్లూరుజిల్లాకంతటికిని, చిత్తూరుజిల్లాలో చాలాభాగమునకు పాయదలఅయ్యే జలాశయము నిర్మించవలెనని గవర్నమెంటువారు కొన్ని శోధనలు గావించిరి. అప్పటి జనవాడుకనుబట్టి యీప్రాజెక్టు నిర్మించబడియేని నెల్లూరుజిల్లాకంతటికిని ఏలాటి నీటికొరత లేకుండెడిదనియును, దానికి పురాతి గట్టిగాలేనిదానిచే నిలిపివేయబడిన దనియు ప్రతీతికలదు. గాని ఇవన్నియు నిజమని చెప్పలేము. 7-5-87 తేదిన జమీన్ రైతు పత్రికలో నాకు తెలియవచ్చినసంగతి సందర్భములు తెలిపి నిజవర్తమానమేమయిన విజ్ఞులు పత్రికాముఖమున వెల్లడించవలయునని కోరితిని. ఇప్పటివరకు యెవరున్నూడా తెలుపలేదు. ఇది విరమించబడినదా! పునః పరిశీలనకొరకు నిలిపిపెట్టబడినదా! అనే అంశముకూడా తేలలేదు. మనరాజధానిలో ఇరిగేషన్ అభివృద్ధిబోర్డు యేర్పడి 5 సంవత్సరములు కావచ్చినను ఏసంవత్సరము నివేదికలోనైన యిది ప్రస్తావించినట్లుకూడా లేదు. వ్యవసాయమునకు యెువ్వ పెన్నట నీటిపాకర్యములు లేనో ఆయాప్రాంతముల రైతులు వారికి అనుకూలమైన జలాశయములకు ఆస్పదమైన ప్రదేశములుండినచో తప్పక గవర్నమెంటువారికి నివేదించి నిర్మాణమును కోరుట వారివిధి. ఇదంతయు విద్యావిహీనత, అలసత, నిస్పృహాలేని ప్రజాసమూహమున గానవగుచు. ఇప్పటికైనా యీగొప్ప జలాశయము విషయమై సక్రమాందోళనము సలుపవలయునని కోరుచున్నాను. 11-8-87 తేది స్థానిక సంస్థలమంత్రి గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారి ఉదయగిరితాలూకా పర్యటనయం దీవిషయము సూచించితిని. లాభకారియైనచో సహాయ సదుపాయములు చేయుదుమని శెలవు యిచ్చియున్నారు. ప్రస్తుతం రాజధానిబడ్జెటు చర్చ ముగియులోపల ఈప్రాజెక్టువిషయమై వింజమూరులోని శ్రీయుతులు మల్లినేని సుబ్బరామానాయుడు, తిప్పిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి, గణపం వెంకటరెడ్డి, బాలక్రిష్ణారెడ్డిగార్లతో కలసి గవర్నమెంటువారితో రాయబారము జరప ప్రయత్నించితినిగాని సంగతి సందర్భములేవియు తెలియనందున పునరాలోచించవని మాత్రం పిటిషన్ దాఖలుచేసినాను. సంగతులు సేకరించి రాయబారము జరుపుటకు కమిటీని యేర్పాటుచేయుదును. కావున రైతుసోదరులు నాతోకలిసి ఉద్యమమునకు సహాయపడవలయునని కోరెదను. ఈప్రాజెక్టు విషయమై ఏమైన సంగతి సందర్భములు తెలిసిన క్రింది నాఅడ్రెసుకు పంప ప్రార్థితులు.

గండిపాలెం ప్రాజెక్టు

ఇది వుదయగిరి తాలూకాకు[illegible] తాలూకా కొన్నిగ్రామములకు వుపయోగపడును. 1903 సంవత్సరంలో యిరిగేషన్ చేయబడినది. 10 సంవత్సరములపాటే ప్రాజెక్టును రాబడునీరున్ను యీప్రాంతముల దురదయు వర్షమును గమనించబడినది. అన్నియు తృప్తికరములుగానే యున్నవని వింటాము. ఈప్రాజెక్టుకు, చవుడేపల్లి అను శ్రోత్రియ గ్రామము వుత్తిగాను, క్రిష్ణంపల్లె గట్టంవారిపల్లె, గ్రామములలోని కొంత భూమియును మునక ప్రదేశమగును. దీని కధికార్లు కాంపెన్సేషన్ కొరకు ఎక్కువలేదేసియు కూలీలకు ఎక్కువలేదేసియు, వ్యయమధికముకేసి లాభమున సంశయాస్పదము గనుపరచిరి— లోపల భూములు పారవంతమై మిక్కిలి వెల చేయునవి కావు. పాటకజనమునకు అన్నములేక సాధారణకూలియే కోరుదురు. ఈ విషయమున పరిజ్ఞానంగల యీ ప్రదేశమునగల రైతుకమిటి నొకదానిని స్థాపించి విచారించిరేని గవర్నమెంటువారుద్దేశించిన మొత్తములో (సగమునకే) యీపని నిర్వహింపబడును. కాబట్టి యీప్రాజెక్టు అన్నివిధముల సర్వశక్తమైనదేయని అంగీకరింపవగును. కొందరు స్వార్థపరులు (సోమశిల ప్రాజెక్టు పాయదల రైతులు) గండిపాళెం ప్రాజెక్టువల్ల ఉపయోగములేదని దానికి బదులుగాయున్న పిల్లాపు ఏటినీరు తమ భూములకు పాయదల యివ్వవలెనని అర్జీలుపెట్టి ఆందోళనసాగించుచున్నారని తెలిసినది. అట్టివారు గండిపాళెం ప్రాజెక్టు పాయదలను ఆశించు రైతులు తమసోదరులని వారికట్టి ఆశయం కలదని గ్రహించవలయునని కోరుచున్నాను. ముందునెలలలో సోమశిల ప్రాజెక్టును తనిఖీచేయవచ్చు రివిన్యూమంత్రిగారికీవిషయమయి ఏదియుకోరక తోడిరైతుసోదరులకు సహాయముచేయుమని మనవిచేసిసహకారం చూపి వారిస్వార్థహీనత ప్రకటించుకొనుట కవకాశంకద్దు. మరియును ఈగండిపాళెం ప్రాజెక్టు లిస్టునుండి తొలిగింపబడినట్లు తెలిసినది కాని, 1986 సంవత్సరం యిరిగేషన్ అభివృద్ధిబోర్డువారి నివేదిక ప్రకారం రెడ్డికాలువ, మాచవరం, గండిపాళెం ప్రాజెక్టులు యిప్పట్లో యోచించబడవని అధికవ్యయమగుననియు సూచించారు. దానినిబట్టి యిప్పటికైనా ఇది యోచించబడవచ్చునని భావమేర్పడినదిగాన గండిపాళెం ప్రాజెక్టు ఉపయోగము కోరువారు వారివారి నిజాభిప్రాయములు గవర్నమెంటువారికి సంఘములుగాను ప్రత్యేకముగాను సక్రమాందోళనము సాగింపవచ్చును. సంగతులను సేకరించి రాయబారము నడుపవచ్చును. అదిన్నిగాకుండా నెల్లూరుజిల్లాలో గుండ్లకమ్మకు క్రొత్తగా చెర్వుకట్టించుటకు గవర్నమెంటువారు వుత్తర్వుజారిచేసినారుగాన ఆప్రాంత్యపు లరైతులు విచారించుకోవలయును.

తుంగభద్రా ప్రాజెక్టు

ఈప్రాజెక్టు హోసుపేట వల్లాపురంవద్ద తుంగభద్రానదికి అట్టడికట్టి 12 కోట్ల ఘనఅడుగుల నీరు నిలవల ప్రాజెక్టు యేర్పరచి 10½ లక్షల యకరములు బ్రిటీషువారికిని యింతవిస్తీర్ణం హైదరాబాదు ప్రభుత్వమువారికి పాయదలకు ఉపయోగించెదరట. బ్రిటీషు వారి విస్తీర్ణంలో కొంత నెల్లూరుజిల్లా సంబంధించినదని వింటాను. అదియే ప్రాంత్యమునకో యెన్ని యకరములో వివరములు తెలిసినవారలు వెల్లడించవలయునని కోరుతాను. మొత్తముపై ఇప్పటి ప్రభుత్వమువారు వ్యవసాయాభివృద్ధికొరకు యెక్కువ పాటుబడుచున్నారుగాన రైతుసోదరులు వారివారి ప్రాంతములలో జలాశయములకు ఆస్పదమైన ప్రదేశములుండెనేని ఇరిగేషన్ శాఖామంత్రిగారి దృష్టిపథమునకు తెచ్చి కృతార్థతపొందుదురని నమ్ముచున్నాను.

అగస్త్యరాజు సుబ్బరాయుడు,

గుర్వాడిగ్రామం

ఉదయగిరితాలూకా.

గురవాజిపేట పం॥ బోర్డు

మద్రాస్ ప్రభుత్వమంత్రులు కనిగిరితాలూకా టూరుసోగ్రామములో గుర్వాజీపేటగ్రామమునకు మకాం చేసుకొని యీగ్రామమున్ను చుట్టుప్రక్కల గ్రామముల ప్రజలకష్టసుఖములను విచారించుటకుగాను మద్రాస్ ప్రభుత్వ రెవిన్యూమంత్రి గారిని లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు మంత్రిగారిని యీబోర్డువారితరపున ఆహ్వానించవలసినట్లుతీర్మానించిరి.


— అధ్యక్షుడు.

10 తేది జరిగిన ఏలూరుజిల్లాబోర్డు సమావేశమున బోర్డులోనుండు హాయ్యరు ఎలిమెంటరీపాఠశాల లన్నింటియందును హిందీ విద్యావిధానములు పెట్టవలెననియు, బోర్డుక్రిందనుండు అన్ని సంస్థలపైన జాతీయపతాకముల నెగురవేయవలెననియు, పతాకములను బోర్డువారే సప్లయి చేయవలెనని తీర్మానములు గావింపబడెను.

చేతిపనుల వర్తకరహస్యబోధిని


50 రూపాయలనుండి 500 రూపాయలవరకు

నెలకు సంపాదింపవచ్చును.



ఈ పుస్తకములో అనేక విధములైన సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, వెంట్రుకలు పెరగడమునకు తైలములు, హేరాయిలులు, పప్పర్ మెంటు, వార్నిష్, వర్ణములు, లక్కకోపులు పన్నీరు, మర్బత్తు, ఎరేటెడ్ వాటర్సు, మైనపువత్తులు, కర్పూరం, అద్దము, మంచిగడ్డ సిరా దినుసులు, గిల్టు యిచ్చేవిధము, చాయ వేయువిధము, రంగులు వేన్ లయిన్ కస్తూరి, బాణసంచా, రాట్రీ, బిస్కట్టు, శేవు,బిన్ క్రీము, బలపం, బూట్ పాలిష్ ఉదకొలాం, ఓమవాటర్ అగ్గిపుల్లలు, కాగితము, పెన్సిలు, పల్లపొడి, శేవ్యాసు, తైలము, మాత్రలు పొటోపట్టుట, తైల రంగుల్లొమలుచేయుట మొదలగు అనేకచేతిపనుల యంత్ర సంబంధము ఖిలపరింపక సాధారణముగ సులభముగ అందు ముఖ్యముగ లాభదాయక పదములగ తయారు చేయ తెలుపబడుగల పరీక్షలు, 400 ల 200 పేజీలు వెల్లరు[illegible] కము. వెల 1. పోస్టుఖర్చులు అ. 6. మహారాజ పుస్తకశాల 12, అరుణాచల మొదలివీధి, 18 న. జి. మదరాసు.

చేతిపనుల సృష్టిని నేర్పుకో



పిఠాపురం శిస్తుజులుం.

తొండంగి ఫిర్కా రైతుల దుస్థితి.

మాగ్రామములు పిఠాపురం ఎస్టేటు జమీందారుగారికి చెందియున్నవి. మాగ్రామములకు గోదావరి కాలువగాని ఏకేటు కాలువగాని లేదు. ఒక తాత్కాలిక వర్షాధారమైన చిన్నఏరుకలదు. ఈఏరుసుమారు 20 లేక 30 సంవత్సరములనుంచి మరమ్మతుచేయక పోవుటచే పేటవేసిపోయినది. మాజమీందారుగారు రైతులవద్ద నుండి పన్నులు వసూలుచేయుట తప్ప రైతులకష్టసుఖములు విచారించుటలేదు. రైతులు తమ కష్టములను తెలుపుచున్నను జమీందారుగారు విచారించుటలేదు. జమీందారుగారి స్థితి యిటులుండగా వారి వుద్యోగస్థుల దౌర్జన్యము మెమ్మె పెరిగిపోవుచున్నది. మాగ్రామములలో రైతులను హింసించుచు లంచములను పుచ్చుకొనుటూ లంచములను యివ్వనివారిని దండించుచూ వారి నిరంకుశత్వమును వెల్లడిచేయుచున్నారు. సెప్టెంబరు ఒకటవ తేదీని మాగ్రామములో కూడా రైతుదినోత్సవము సందర్భమున రైతులు కూలీలు కలిసి సుమారు 500 వందలమంది జాతీయపతాకములతో వూరేగింపు జరుపుచుండగా మావుత్సవమువెనుకను మారేంజి రివిన్యూ ఇన్స్పెక్టరుగారగు (అయ్యగారి శ్రీనివాసరావు) కక్షవచ్చినదనిన్ని అడిగిన తక్షణం పన్నులు బకాయీలు చెల్లించనియెడల చరాస్తిని పశువులను జప్తుచేసి రైతులను పాడుచేసే వుద్దేశ్యముతో దండూరా వేయించినారు. యీవిధముగా వారి నిరంకుశత్వమును వెల్లడిచేయుటచే రైతులలో మరింత యెక్కువ వుత్సాహము ప్రబలిపోవుచున్నది. యీ సంవత్సరము మాప్రాంతములలో వర్షములు లేకపోవుటచేతను ఆకుమళ్లు సహితము ఎండిపోయినవి వరినారుమళ్లు ఎండిపోయినవిగదా అని జొన్నపైరులనైనా కరిపాలములో పెట్టుకుందామనిన దుక్కులు దున్నుటకు యిటీవల కొద్దికొద్దిగా వర్షములు పడుటచే దున్నుటకు కూడా వీలులేకుండావున్నది. యింతవరకు భూమిమీదైన రైతులు ఎట్టి పైరును పెట్టలేదు. యిట్టితరుణములో జమీందారుగారి వుద్యోగస్థులు రైతులను పన్నులకొరకు బాధలుపెట్టుచున్నారు. యింతవరకు జమీందారుగారికి వారివుద్యోగస్థులకు తోపకార్యమేమున గత అసెంబ్లీ ఎన్నికలలో మన కాంగ్రెస్ నాయకుల ఆజ్ఞానుసారులై తమతమ వోట్లను కాంగ్రెసువారికే యిచ్చుటచే జమీందారుగారు వారి వుద్యోగస్థులు రైతులపైన కక్షసాధించుచున్నారు. గాన మన మంత్రివర్గమువారు మాప్రాంతీయుల రైతుస్థితిని విచారించి యీసంవత్సరము పన్నులున్నూ గతసంవత్సరము బకాయీలున్నూ తాత్కాలికముగా ఆపుచేయించగలందులకు ప్రార్థిస్తూయున్నారు. యిట్టి తరుణములో సహాయము అవుసరము.

—ఒకరైతు.

నాగపూరు మునిసిపల్ సంఘం ఉపాధ్యక్షుడు రావుసాహేబు బిరుదమును త్యజించి బిరుదమును సన్నదును బొంబాయిగవర్నరుకు పంపివేసిరి.

* * *

కడపలో 18 తేది యన్. రంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన కడపమండల గ్రామోద్యోగ[illegible] సభయందు గ్రామోద్యోగులకు హరుద్యోగ[illegible] వలెనని తీర్మానింపబడెను.

* * *

19—9—37 తేదిన ప్రచురింపబడినది.

పాఠకులకు మనవి:

ఆఫీసుమార్పుకు సంబంధించిన పనులుకొన్ని చేసుకొనుటలో ఆలస్యమగునని యీవారం పత్రికను నీనెల 19వ తేదిన ప్రకటించియుంటిమి. పనులు కొన్నిన్నీ చేసుకొన్నాము. కొద్ది శ్రమతీయుండుటచే 8 పేజీలతో మాత్రమే ఆలస్యంగా యీ సంచిక వెలువరించినందులకు పాఠకులు మన్నింతురుగాక—

—మేనేజింగ్ ఎడిటరు.

జమీన్ రైతు

17—9—37.

జమీన్ రైతు విచారణసంఘం

రైతాంగమునకు మేల్కొల్పు.

ఆచార్య రంగాగారు.

రివిన్యూమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు యిప్పటికైనా ప్రభుత్వపు జమీన్ రైతు విచారణ సంఘమును స్థాపించు చున్నందులకు సంతోషము. కాని ఆసంఘ సభ్యులలో ముగ్గురికైనా జమీన్ రైతు సంఘాల ప్రతినిధుల నియమించెదనని వారు ప్రకటించకపోవుట విచారకరము.........

అసలిప్పుడీసంఘమేల అవసరమొచ్చినది? ప్రభుత్వానికి రయితుల బాధలు తెలియవా? ఎస్టేట్సు ల్యాండు ఆక్టుపై, కోర్టు ఆఫ్ వార్డ్సు ఆక్టులపై సాంవత్సరిక నివేదికలద్వారా, రయితుల యిబ్బందులు తెలియుటలేదా? మంత్రులా రిపోర్టులను యింకా చదువనేలేదా? పోనీ, ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు విచారణ సంఘ నివేదికనైనా చూడరాదా? జమీన్ రైతుల సభలకెన్నిటికో వచ్చియుండిన, అధికత్యంవహించిన రివిన్యూ, స్థానికపరిపాలన, వాణిజ్య, ప్రధాన మంత్రులకీవిచారణసంఘము తెలుపబోవు క్రొత్తవిషయాలేమున్నవి?

ఎటులైనను యీవిచారణ సంఘము, నియమించబడినది. రాబోవు సవరణ బిల్లు యీసంఘపు నివేదికపై ఆధారపడనచ్చును.

కనుక ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘము, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము, రైతురక్షణాసంఘము, దక్షిణ భారత వ్యవసాయక కర్షక సమ్మేళనసంఘము, త్వరితంగా సమావేశమై మన జమీన్ రైతుల అవసరాలను, ఇబ్బందులను సవివరంగా ప్రకటించవలసియున్నది.

వెనుకటి కాలపు బిల్లులు యిప్పుడు పనికిరావు. అందుచేర్చబడిన విషయాలు యీనాడు రైతుల సంతృప్తిపరచజాలవు. జమీన్ రైతుల విచారణసంఘ సూచనలకంటే ఉదారమైన సంస్కరణలు యిప్పటి పరిస్థితులలో అవసరమైయున్నవి.

కాంగ్రేసు మంత్రివర్గము వచ్చినందువల్లనే మనమీనాక్రొత్త కోర్కెలకోరుట లేదు. క్రిందటి ఏడు సంవత్సరాలనుండి మనము ఆందోళన చేయుచున్నవే. కనుక ఆంధ్రరైతు సంఘమువా రంగీకరించిన సంస్కరణ ప్రణాళికయే యీనాడు మన రైతులకు కొంతరక్షణ కల్గించకలుగును.

అందుకూడ మార్పులు చేయుదగును. జమీన్ రైతుల ప్రతినిధులే ఆకార్యము చేయవలసియున్నారు. అందులకై ప్రత్యేకరాష్ట్ర జమీన్ రైతు మహాసభను వెంటనే సమావేశపరచు టత్యవసరము.

కను తిరిగి జిల్లాసంఘాల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక మహాసభలో విచారించవలెను. అప్పుడాప్రణాళికను విచారణసంఘమునకు పంపవచ్చును.

రైతాంగమున కొకవిన్నపము:- వేరు వేరుగా రైతులు తమయిష్టమువచ్చినట్లు తమతమ నివేదికలను సమాధానములను ప్రభుత్వవిచారణ సంఘానికి పంపుచో వాటిలో మితవాదధోరణేని మాత్రమేవారు గైకొనుటకు వీలగును. అందువల్ల జమీన్ రైతుల కందరికి నష్టమేర్పడును. కనుక ప్రతిరైతు, రైతుసేవకుడు, నాయకుడు, దయతో తననివేదికను, అనుభవాన్ని, అవసరాలను తమజిల్లా, రాష్ట్ర జమీన్ రైతు సంఘములకు "జమీన్ రైతు" పత్రికకుమాత్రమే పంపించకోరెదను.

జమీన్ రైతుపత్రిక (నెల్లూరు) ఆఫీసులో విచారణకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించుటకు ప్రత్యేక గుమాస్తానొకరిని నియమించబడినది.

జమీన్ రైతుల విచారణ సంఘం

జమీన్ రైతుల స్థితిగతులగూర్చి విచారించుటకు మద్రాసు ప్రభుత్వంవారు ఒక ఉపసంఘాన్ని నియమించినారు. వీరు ఏవిధంగా విచారణ ప్రారంభింతురో యింకా తెలియదు.

వీరితోకలిసి పనిచేయుటకు, సలహాసహాయములను ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారొక ఉపసంఘాన్ని నియమించినారు. వీరుమున్ముందు కార్యక్రమానికి గడంగవలసియున్నది.

జమీన్ రైతులు వెంటనే మేల్కొనిన తమకుండు అన్నియిబ్బందులు సాదృశ్య పూర్వకంగా యీక్రింది అడ్రసుకుపంపుకోవలెను.

"జమీన్ రైతు విచారణసంఘం"
జమీన్ రైతుపత్రిక ఆఫీసు.
నెల్లూరు.

ఆంధ్రదేశానికి మాత్రమే అట్టిసభ జరుపుటకుమారు మద్రాసు రాష్ట్రానికంతకు ఒకేసభను మద్రాసులోనో చిత్తూరులోనో నెల్లూరులోనో జరుపుట అవసరం. మన జమీన్ రైతు ఉద్యమపు వ్యవహారాలలో ప్రత్యేక శ్రద్ధజేయుచున్న శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి అధ్యక్షతక్రింద యీసభను జరుపుట యుత్తమమని తోచుచున్నది.

ప్రతిజిల్లాలోని జమీన్ రైతు సంఘములు ప్రత్యేక జిల్లారైతుల సభలను జరిపి, స్థానిక రైతుల యిబ్బందుల విచారించి ప్రకటించవలెను. వారి అవసరాల తీర్చుటకట్టి సంస్కరణలు అవసరమో విచారించి ప్రకటించవలెను.

అట్టి జిల్లాసభల తీర్మానాలు సలహాలు, నివేదికల నన్నిటిని చేర్చి నానిమీదనే ఆధారపడుచూ ప్రత్యేక రాష్ట్ర సభవారి ఉపసంఘము తమ నివేదికను తయారుచేయవలెను. ఆ నివేది

వర్షము ఎప్పుడు?

17—9—37 మొదలు 24—9—37 లోపల ఆకాశ వర్షయోగములు కనుబడుటచే ఈమధ్య కాలములో వర్షము రాగలదని చెప్పుచున్నాడను

మొదలి రామకృష్ణసిద్ధాంతి.
17—9—37

జమీందారీ రైతులు.

జమీందారీ రైతుల యిక్కట్లనుగూర్చి విచారణ చేయుటకు, రివిన్యూ మినిస్టరు ఒక కమిటీ నేర్పాటుచేయుటకు నిశ్చయించినందు కెంతయు సంతసించుచున్నాము. ఈకమిటీలో తొమ్మండుగురు సభ్యులుందురు. వీరిలో ముగ్గురు కౌన్సిలునుండి ఎన్నుకొనబడిరి. ఆరుగురు అసెంబ్లీనుండి నియమింపబడుదురు. ఈకమిటీవారి విచారణానంతరము వారిసలహాల ననుసరించి, తగినచట్టము చేయబడును. రివిన్యూఅమాత్యుడు నిర్ణయించిన విచారణాంశములును చాల విశాలముగనున్నవి. సామాన్యముగ జమీందారీరైతు లింతకాలము ఏ యే విషయములను గూర్చి మొరపెట్టుకొనుచుండిరో అవన్నియు దాదాపుగ విచారణాంశములుగ చేర్పబడెను. భూమిశిస్తులు, పట్టాలమార్పులు, కాలువల, చెరువుల మరమ్మతులు, జప్తుచేయుపద్ధతులు, శాశ్వత నిర్బంధములు, గడ్డిబీళ్లు, పోరంబోకులు, బందులదొడ్లు, మొదలగు రైతుజీవనమునకు సంబంధించిన వ్యవస్థలనుగూర్చి పరిశీలన జరుగును. ఈ కమిటీవారు విచారణకొరకు రాజధానియందంతట సంచారము చేసెదరో, లేక మద్రాసునకే సాక్షులను పిలిపించుకొనెదరో తెలియదు. ఈకమిటీలో జమీందారీ ప్రాతినిధ్యము తగినంతగ నుండక పోయినను, జమీందార్లు ధనవంతులగుటచే, గట్టి వకీల్సును పెట్టుకొని, తమ యధికారములను నిలుపబెట్టుకొనజాలుదురు. కమిటీలో రైతుబాంధవ్యులెక్కువమంది గలరను దిలాసాలో, జమీందారీ రైతులు ప్రమత్తులైయుండదగదు. జమీందారీ రైతుసంఘమువారు వివిధమండలములలో సమావేశమై, తమ యిక్కట్లను క్రోడీకరించుకొని వకీళ్లసహాయముతో వానిని కమిటీముందు నివేదించుట యత్యవసరము. ఈ విషయములో నెక్కువ పరిశ్రమచేసిన శేమకరపు రంగనాయకులు పంతులు, ఆచార్య రంగాగార్ల వంటి ప్రముఖుల తోడ్పాటును అవశ్యము పొందదగును.

అసలు జమీందారీపద్ధతి పూర్తిగ నంతరించుటకు శ్రేయస్కరమైనను, ఆ సంస్కరణమున కింకను కాలము పరిపక్వమైనట్లు తోచదు. అంతవరకును జమీందారీరైతులు ఈ పేచీ వహింపజాలరు. ఈరాజధానిలో జమీందారీ గ్రామములు చూడకవటుకంటె తక్కువైనను, జమీందార్లు ఆదను శిస్తులను గుంజుటలో ఇతరరాష్ట్రముల జమీందార్లకేమాత్రము తీసిపోరు. ఈమధ్యవచ్చిన ప్రీవీకౌన్సిలు తీర్పుమూలమున జమీందార్లు శిస్తులనుపెంచు అధికారము మరింత పోషింపబడినది. కేవలము భూమిశిస్తుల మూలముననేకాక, ఇతర విధముల రైతులనుండి గుంజుకొనుడబ్బుకు లెక్కలేదు. జమీందారీయుద్యోగులు దౌర్జన్యమున సర్వసాధారణముగ గవర్నమెంటు ఉద్యోగుల నెన్నిరెట్లో మించియుందురు. ఈకమిటీ విచారణ ముందు జమీందారీల స్వరూపము నిర్భయముగ వెల్లడింపబడునని నమ్ముచున్నాము. రైతు లిప్పటి నుండియు మెలకువతో పనిచేయుట యవసరము, రాబోవు చట్టము చాలవరకు ఈవిచారణలో తేలిన సారాంశముల ననుసరించియేయుండును. ఇప్పుడుపేచీ వహించి, విచారణానంతరము చట్టము చేయు సందర్భమున ఆందోళనజేసిన ప్రయోజనమేమి? జమీందారీరైతుల యిక్కట్టులనుబాపుటకిది మంచియవకాశము. ఇంతవరకు వారెన్నియో సభలను గావించుకొనిరి. ఎన్ని మహజర్లనో పంపుకొనిరి. పత్రికలలో వారిమొరలు పుటలకొలది ప్రకటింపబడినవి. అవన్నియు ఫలించుట కిదియ తరుణము. భూస్వామికిని రైతునకునుగల సంబంధమును న్యాయరీతిని బరిష్కరించెదమని కాంగ్రెసువారు ఎన్నికలముందు వాగ్దానము చేసియున్నారు. ఆవాగ్దానమున కనుగుణముగనే ఇప్పుడు రివిన్యూఅమాత్యు డీ కమిటీ నేర్పాటుచేసియుండును. కాంగ్రెసుమంత్రుల కర్తవ్యములను బలపరచుటకైనను, రైతులు మేలుకొని ఈ విచారణకు తోడ్పడవలసిన బాధ్యతకలదు. కేవలము జమీందారీ భూముల విషయములోనేకాక, ఇతర ప్రాంతముల భూముల కట్టుబడిగూర్చి కూడ విచారణ సలుపబడబోవుచుండుటచే, ఈవాంఛ రైతులకుగూడ నీవిచారణలో పాల్గొనవలసియుండును. జమీ జమీకిని వేరువేరు పద్ధతులుండుట వలన నొక్క సామాన్యప్రణాళికను తయారుచేయుట కష్టమైనను, మొత్తముమీద రైతులకుగల బాధ్యతలను స్థిరపరచుకొనుటలో శక్తిభాగము యిదుచుటకు జాల యవకాశముండును.

—కృష్ణాపత్రిక నుండి.

రంధ్రాన్వేషి:

అందరూ అకవరమైనప్పుడు వారాలు పెట్టు కొంటే వాహా పూర్వపు గౌరవనీయులు బెజ వాడ రామచంద్రయ్యకు యిప్పుడు పట్టింది పెట కం. ఇక 'ప్రెసిడెంటు' పెద్దమనుషుల పత్రికా పఠనానికి విశ్రాంతియిస్తే బాగుంటుంది.

* * *

రామచంద్రయ్యకు కాంగ్రెసుపురాణ్యాః- గో పాలరెడ్డిధర్మాన చాలినంత విశ్రాంతి దొరికింది. స్వతంత్ర గ్రూపులు కట్టకుంటేప్ప ఆయనగారికి ఏమీపనిలేదని ఆయన అనుకూలంటారు. ఇక వాకింత ప్రాంకాళం దొరకదులేండి. ఈమాత్రా నికే మీరు తినరు ఒకవారంకలంపోటులేదని లోపల సంతోషిస్తూ- పైగ వారు పత్రికలో పోటులే దవాలవా? సొంత పేపరు ధరించలేక దీనానికి ఒకరిని మార్చివా, వ్రాసేదిక్కు లేకుండా అంతా తానే ముక్కుకూ వ్రాసే పాత ప్రెసిడెంటుకు సొంత పత్రికలో వున్నహోటు మాకెక్కడదొరుకు తుందిలేండి! రెడ్డిగారు తగుల పెట్టే దబ్బుకు యీమాత్రపు 'భోగాతం' ఆడకపోతే ఎట్లా.

* * *

ఒక వ్రాతలో నన్ను బుద్ధిమంతుడన్నాడు. అట్లాయితే వ్రాసి- వ్రాయించిన- అచ్చువేయించిన ప్రెసిడెంటు బుద్ధిహీనుడు- పార్లమెంటరీ భాషలో బుద్ధితక్కువవాడు గావాల. ఎందు కంటారా? 'ఎవరు వ్రాసినా మారెడ్డిగారిని (ఇండ్లలో ఆడవాళ్ల అన్నట్లు) అంటారు' యీహాళికుడు' అని, వాపేరులేని కులిశాఘాతం నాదనకోని కంపు బయటపెట్టినాడు. ఇకేనా అయ్యగారి అపారమైన తెలివి?

* * *

ఇంకొకవ్రాతలో నావ్రాత మగతనము అన్నా డు. అభినందనానికి అభివాదములు! 'Sexhal Perversion' నాకులేనంత వరకు, నిర్భయంగా చేసేవారానికి మగతనమే అంటారు గాని, పేడి తనమనిగాని, ఆడంగితనమనిగాని అనరు.

* * *

పాపం! చల్లటి ప్రభువు గోవిందురెడ్డిగారి పేరెత్తినారు! రామచంద్రయ్యారు యీమానంచే ఎంతదయ! ఎంతదయ!! ఆయనవృద్ధిమాచి మొద టనుండి కుట్రలుపన్ని ఆయనను కూలద్రోసి, నిన్నా మొన్న అసెంబ్లీ ఎలెక్షనులోగూడ భస్మా సురహస్తం ఆయన నెత్తిపై పెట్టి సంతోషించిన గౌరవనీయులు ఎప్పుడూ ఆయనశ్రేయాన్ని కోర నన్ను అనాలనా? ఇప్పటి జిల్లాబోర్డుపని పూడ దీయను ఎన్ని పన్నాగాలు పన్నరున్నారో ఆకోదండస్వామికే తెలుసు! ఈపాపాన్ని క్షమింప లేయరా, ఓవాళ్ళదేవుడా?

ఇంతా ఈరెడ్డిగారు ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా- గోవిందయ్యకు పనిచేస్తున్నానని నాపై నిందమోపి సింహపురిలో వ్రాయించిన సంగతి మేధాసంపన్నులు ఎట్లామరచిపోయినారు యింతలోనే? ఏ గాటిమేత ఆగాటిదగ్గర నే అన్న ట్లు ఎప్పటికేది ప్రస్తుతమో అని అంటున్నారా పాపగల్లు శిష్యులు?

* * *

'మంత్రిగోపాలయ్య ముగ్ధోపన్యాసం!' అని స్వతంత్ర హెడింగ్.

ఇక రామచంద్రారెడ్డిగారి మహోజ్జ్వల భావ జాలకు 'మలబద్ధకపు ఉపన్యాసం!' అని పేరు పెడితే సరిపోతుంది.

* * *

భావశబలత

పూర్వపు గౌరవనీయులు చంద్రయ్య (—) (యీహోటు వారి బిరుదమునకు) ఇప్పుడు బచ్చిరెడ్డిగారికి విశ్రాంతి కృపానుండి ప్రతి దినము- ప్రెసిడెంటుగ్రూప్‌లో, నాకర్ల పరికేష్టింప, సొంత ఒంటె మంచినదున, పేడిజనంబు నాను రంబుశయ్య, దేవాలయానికి పోతా అని ఆదేవా లయ గోపురంనుండి వితంతు (వైర్‌లెస్) వార్త వస్తున్నది.

దీనినే అలవాటు ప్రభావం అంటారు శాస్త్రజ్ఞులు.

* * *

రామచంద్రారెడ్డిగారు యిప్పుడు చాలా టైం ధర్మదాయాలబోర్డు అధ్యక్షుడు కొండప్ప హాజా రంలో వుంటారు, ఎందుకో అని శేషాద్రి అయ్యం గారి దగ్గరకు పెద్దఅయ్యవార్ల యిలాగా మనిషి ప్రశ్నకుపోయినాడు. అని అర్మనారు బస్ వారు అంటారు.

దీనినే గాంధిగారు నిష్కామకర్మ అంటారు.

* * *

ఇదిమొదటిపురుషు, గోవులకు బ్రాహ్మణులకు శుభముగు గాక!

—హాలికుడు.

వెంకటగిరివారి దౌర్జన్యాలు

116 పశువుల దొడ్డికిగొట్టుట.

గ్రామమునసబు దుండగం.

పొదిలిడివిజన్ మాదాలవారిపాళెం పశువులు పొదిలిచెర్వుకు నీళ్లకురాగా రి. యిన్. రాచమల్లి పిచ్చయ్య 10 మంది జవానులను తీసుకొనివచ్చి నీళ్లుతాగుతున్న 116 పశువులను 7—9—37 తేది సాయంత్రం 5-45 గంగలకు పొదిలి బందెలదొడ్డికి తోలినారు. ఆసాములు పరుగెత్తి దబ్బుగదతా మని గ్రామమునసబ్ గుమాస్తా బచ్చల లక్ష్మి నరసయ్యగారితో చెప్పుకొంటే రశీదులు యివ్వ డానికి గ్రామమునసబులేదు రేపువచ్చి విడిపించు కొమన్నాడు. సన్నదూడల తల్లులు దొడ్లో అరు స్తున్నవి. దూడలు యింటివద్దున్నవి. గత్యంతరంలేక పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరుతో చెప్పుకొంటే వారు గ్రామమునసబ్ గుమాస్తాను పిలిపించి చెప్పినాడు. అంతట 116 పశువులకు దబ్బుగట్టు కొని తోలిపెట్టాడు. మరుకోజు రశీదులకు వచ్చి అడిగితే షుమారు 70, 80 పశువులకు మాత్రం రశీదులిచ్చి తక్కినవాటికి రశీదులివ్వక తంటాలు పెట్టుచున్నాడు.

ఎలెక్షనులో కాంగ్రెసువారికి ఓటిచ్చారనే క్రోధంతో యీపనిచేశారు.

కక్షాలులేవు. ఆచెర్లో సైనా గడ్డిలేదు. యీవరుప్రకాలంలో యిన్నిపశువులను దొడ్డికి గొట్టడం చాలా అక్రమం, అన్యాయం.

గ్రామమునసబ్ ఆరోజు గ్రామంలో లేకపోవ డం, దబ్బుకట్టుకొన్న పశువులకు పూర్తిగా రశీదు లివ్వకపోవడం చాలా అక్రమం.

అధికార్లు యీవిషయాలు విచారింతురని ప్రార్థన.

ఈశ్వరా! ఎన్నాళ్లీ యీదౌర్జన్యాలు?

—పొదిలి పౌరుడు.

నెల్లూరు ముచ్చట్లు.

(విమర్శకుడు)

మొన్న చెప్ప మరచినా. ఈ "రావుసాహెబ్" బిరుదం మద్దిరమీదగూడ దండెత్తింది- ఉత్తర దిక్కు- ప్రెసిడెంటు గోయిందయ్యను సింహాసనం మీదనుండి కిందకు గెంటబోతున్నది కేవో రెయి ల్లుండో? దక్షిణదిక్కు- దండాయుధపురాధిపతి టి. సి దండాయుధంపిళ్లైగార్ని పాపం! మంచ మెక్కించింది పక్షవాతంతో. కాబట్టి బాబో! ఈ భయంకరరూపిణిని మన జిల్లాలోమాత్రం అడు గుపెట్టనియ్యవద్దని నామనవి-

* * *

తోడుబోతుల పిచ్చి యింకా ఉంది భూలో కంలో- భూలోకంలోనే కాదు, ఎల్లమమ్మళ వర్తిత్రప్రసిద్ధమైన సింహపురిటంపరోడ్డులోగూడ- ఈమధ్య ఒకనాడు మన పాపులర్ క్రిమినల్ లాయర్ విశ్వనాధరావుగారిచేత ఓపెనింగ్ కర్మకు జరుపబడ్డ ఆర్యభవనంలో కాఫీతాగుతున్నా స్ట్రీట్ లైన్ చేయని సాగర్లో భోసుకొని, ప్రక్క బెంచి మీద నా సహపాఠకొద్దరు అర్ధనిమీలితలోచ నులై గుసగుసలాడుకున్నారు. ఆముఖాలు నాకు అపరిచయమైనవి. కాని విషయమిది:—

"నల్లపరెడ్డివారిమందిరంలో కాఫీహోటలుపెట్టి దానిప్రక్కనేగూడ పానశాలను నిర్మిస్తున్న నారా యణనాయుడుకు తోడుబోతు చేయడానికి చుట్టు ప్రక్కల హోటలువాళ్లేవరో మలబారునుండి రు 500ల ఖర్చుతో ఇద్దరు మళయాళీలను తోడ కొచ్చారు" నేంతవరకువినొచ్చింది; తర్వాత వినరా లేదు- ఎప్పుడట్నా! ప్రజలకు యీ తోడుబోతు పిచ్చి వదిలేది?

* * *

ఉదయగిరిమి పోలిశెట్టి గుడ్డమీద బడ్డకన్నట్లు ఫండాఫీసుభూతం బెదరించి బెదరించి సెక్రటరీ ఉద్యోగాన్ని తన్నుకపోయింది. వ్యక్తిద్వేషా లంటే వ్యక్తుల్ని తీసివేయడం సబబుగాని స్థా నాన్నే ఊడబెరకడం బాగులేదు. తీరికలేని ఆనరరీ ప్రెసిడెంట్లుండే సంస్థల్లో బాధ్యతగల ఉద్యోగి లేకపోతే ఏలాజరుగుతుంది?

* * *

కూలీలకు రైతులకు చాలాచోట్ల వివాదాలు వస్తుండడం కాలస్వభావ మనుకోవాలేగాని వ్యక్తు లను నిందించడం సరిగానిపని. వీరిద్దరికీ అవినా భావసంబంధం ఉంది, విడిబడడానికి వీలులేదు కావున రైతుసంఘాలనుండీ, కూలీల సంఘాల నుండీ జిల్లాకంతా ఒక మధ్యవర్తిసంఘాన్ని చేసి ఎక్కడైనా యీలాంటి వివాదాలొచ్చినప్పుడు ఆట్టి మధ్యవర్తి సంఘంద్వారా పరిష్కరించు కోవడం సబబు. ఇప్పుడట్లాగాకుండా, ఎవరంటే వారు ప్రకటనలు చేయడం, ఇరువురకు ద్వేషాలు రగిలి తమకు పార్టీధాన్యత రాకడం చూస్తున్నారు. కొందరు వ్యక్తులు. రెండుసంఘాలవారు దీన్ని గమనిస్తారని నామనవి.

* * *

కోడూరుపాటి కూలీలసమ్మె ఆటరింపకేసిన క్రెడిట్ జిల్లా లేబరు ఆఫీసుకు దక్కిందంటారు ఒక ఉద్యోగి. కష్టపడేది ఒకరు; ఫలితం అనుభ వించేది వరొకరు.

* * *

మాలకొండారెడ్డిగారిపక్షాన "జమీన్ రైతు" మీద క్రిమినల్ కంప్లెయింటు వెయ్యడానికి కవిరా మ న్యాయంతులు సాయపడతానన్నాడట రెడ్డిగారి యందు అభిమానంచేతనైతే నేం? జమీన్ రైతు మీది అభిమానంచేతనైతే నేం?

రైతుదండు.

25 తేదివరకు గుంటూరు జిల్లా ప్రోగ్రాం ఉంది. 26 నుండి కర్నూలుజిల్లాలు సంచరించి అక్టోబరు 15 తేది ప్రాంతానకు నెల్లూరుజిల్లాకు రమ్మని నెల్లూరువారు కోరారు.

నెల్లూరుజిల్లానుండి పెద్దసమూహంతో నవం బరు 1 తేదినాటికి మద్రాసుకోటచేర ఆంధ్రదేశ రైతు కవీసపుకోర్కెల, యిచ్చాయు ప్రధాన మంత్రికి నివేదించవలెనని ఉద్దేశం. సూలూరుపేట నుండి మద్రాసువరకు రంగాగారు దండు నడుప వలెనని, ఆంధ్రదేశపు పెద్దలంతా సూలూరుపేట లో కలుసుకోవలెనని ప్రయత్నం. నెల్లూరుజిల్లా రైతులంతా సిద్ధపడి తగిన సన్నాహంలో ఉండ వలెను.

—గురునాథం.

ట్రంకు మర్డరు కేసు

నాకరాజు హార్యకేసులో 15 తేదిన గంజాం జిల్లా సెషన్సుజడ్జీ కె. ఏ. బయన్నగారు తీర్పు చెప్పిరి. మొదటిముద్దాయి పాకల సౌభాగ్యవతి మ్మగారి భర్త నారాయణస్వామి గారికి ఉరిశిక్ష విధింపబడెను. రెండవముద్దాయి సౌభాగ్యవతిమ్మ గారు విడుదలచేయబడిరి. ఈ మెసోదరుడు కోకా శివనాథశాస్త్రి, తటికంటి సత్యనారాయణశర్మ గార్లపై నేరము సెషన్సుకు కమిటు చేయలేదు. హాత్య, కుట్ర, సాక్ష్యము మరుగుపరచుట అను నేరములు వీరిపై ఆరోపింపబడెను.

రాపూరుతాలూకా రైతుసంఘం.

రాపూరు తాలూకా రైతు సంఘ వర్కింగు కమిటీ సమావేశంరాపూరులో 9వ తేది జరిగె పారె స్టురిజర్వుల యిబ్బందుల గురించి చర్చించిరి. తా లూకా తరపున శ్రీయుతులు జేగా రామిరెడ్డి పులికొల్లు రాఘవయ్య లేమూరు సుందరరామశర్మ నలమారు నర్సారెడ్డి గారలు మంత్రుల కడకు రాయభారము పోవలెనని తీర్మానించిరి.

రాబడిపన్నుకు బీహారు జమీందారుల ప్రతిఘటనము.

వ్యవసాయపురాబడిమీద పన్నువిధించుటను, తమహక్కులను ప్రతిఘటించుటకైఅవసరమైనచో బీహారు జమీందారులు దౌర్జన్యరహితమైన శాస నోల్లంఘనమునకు తయారగుదురను తీర్మానము బీహారు జమీందారుల మహాసభలో 16 తేదిన గావించబడెను. ఈసభకు 3000 మంది జమీం దారులు వచ్చిరి.

మిత్రమా! రాఘవయ్యా! నీవెందుకయ్యా! పిలవని పేరంటంగా "నే వసేకరాతాను, నేనే రాతానన్న" బుద్ధిబెదరింపులు బెదిరించడం? నీవు అప్పియరౌతానంటే గూడా హిందూదేశంలో భయపడే రెండుకాళ్ల మానవు డెవరైనా ఉన్నాడా? ఒకచేత అభిప్రాయ భేదాలుంటే మాత్రం అనవ్యంగా వీధుల్లో పెలితి ప్రసంగాలు విద్యార్థికెవరన్నా? చేస్తారా? డియర్ ఫ్రెండ్! ఇకనైనా పరాయివాళ్ల నవ్వించటా పోలిక్కించ వద్దయ్యా! జమీన్ రైతుమీద ధ్వజమెత్త డానికి నీచే తుల్లో కాలుపెన్నా కాంగ్రెసు కమిటీలుండగా క్రిమినల్ కోర్టు లెందుకయ్యా నీకు?

మద్రాసు మంత్రివర్గము వారికొక మనవి.

ఆంధ్రరాష్ట్రములో ఆయుర్వేద పశువైద్య మత్యావసరము.

ఆంధ్రదేశములో పశువైద్య చికిత్సాలయము గాని, పశువైద్యకళాశాలలుగాని ఇంతవరకు లేవు. 1928 వ సంవత్సరము కృష్ణాజిల్లా అంగలూరులో అఖిలవసాకత యేలేశ్ల శ్రీరాములు దొరగారు ఆయుర్వేదపశుచికిత్సాలయ మొకటి స్థాపించి ఆంధ్రరాష్ట్రమునకంతటికి తగిన పశువైద్యసహాయలనిచ్చుచు పెక్కు పశువైద్యగ్రంథములు వ్రాసి ఆయుర్వేదపశువైద్యము ఆంధ్రదేశములో కూడ నున్నదాయనునట్లు రైతులకు విపులముగా ఎరిగించుచున్న సంగతి తామెల్లరకు తెలిసిన విషయమే కదా. నాటినుండి నేటివరకు ఈ సంస్థ యెంతవృద్ధిలోనున్నది వారికళాశాల రిపోర్టులనుబట్టి, ఇదివరకు గవర్నమెంటువారికి పంపుకొనిన విజ్ఞాపనలనుబట్టి తెలియుచునేయున్నది. వైద్యచికిత్సాలయమునకు తోడుగ 1933 వ సంవత్సరములో ఆయుర్వేదపశువైద్య పాఠశాలను స్థాపించి 1936 సంవత్సరములో గవర్నమెంటువారిచే రిజిష్టరుచేయించబడి యనేకమంది విద్యార్థులను తర్ఫీదుచేసి అన్నిజిల్లాలలో పశుచికిత్సాలయములను స్థాపింపజేయుచున్న సంగతి పత్రికలద్వారా తమకు తెలియుచునేయున్నది. ఆవిద్యార్థులు స్థాపించిన చికిత్సాలయములకు ఆయా బోర్డులవారు గ్రాంటును యిచ్చుచునేయున్నారు. స్కూలు నలుగురు విద్యార్థులతో మొదలుపెట్టబడినది. ఈసంవత్సరము 80 విద్యార్థులు కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాలనుండి వచ్చిరి. ఈసంవత్సరము ప్రయివేటుగా 100 మంది పరీక్షలకు హాజరగుచున్నారు. స్కూలు స్థాపించిన సంవత్సరమునకు ఇప్పటికి ఇంత వ్యత్యాసమున్న యెడల ముందు యెంతయభివృద్ధిలోనికి రానున్నదో మీరే గమనింపవలెను. విద్యార్థులసౌకర్యార్థము ఒకహాస్టలుకూడ నిర్మింపబడినది. ఈస్కూలునకు ఆంధ్ర, ప్రజామిత్ర, జనవాణి, జమీను రైతు, ఆంధ్రవారపత్రిక మొదలగు పత్రికలు వచ్చును. ఈసంవత్సరము చెన్నరాష్ట్రప్రభుత్వమువారు ప్రత్యేకముగా పశువైద్యనిమిత్తమై 75 వేలరూప్యములు గ్రాంటుచేసినారు. ఆమొత్తమంతయు యెటుల వెచ్చించెదరో మాకు కానరాకున్నది. గ్రామపునర్నిర్మాణమునకు కర్తవ్యవసరమైన ఇట్టిసంస్థలను మద్రాసుప్రభుత్వమువారు తగు సహాయముచేయకపోయిన వీరు చేయుసహాయము యేమిటో కానరాకున్నది. మేము ప్రజాప్రభుత్వసమయములో మాస్కూలును రికగ్నయిజుచేయించుకొనలేనపుడు, ఇతరసమయములందు మాకెట్లు సాధ్యమగును. ఈస్కూలునుగురించి ప్రజానాయకులు తమ యభిప్రాయములను బాగుగా తెలిబుచ్చియున్నారు.

— వివిధజిల్లాల పసువైద్యులు.

ఆసారధి నేనుగాదు.

జమీన్‌రైతులో "సారధి" పేరుతో ప్రకటించబడే వ్యాసములు నావని ఆపోహ పడుచున్నారు. ఆ వ్యాసాలు నావికావు; నాకేమి సంబంధములేదు—

వి. పార్థసారధి అయ్యంగార్,
స్కూళ్లడిప్యూటిఇన్స్పెక్టరు,
[illegible]

పెదారికట్ల సభ.

11-9-37 తేదీ రాత్రి 8 గంటలకు పెదారికట్ల గ్రామములో మద్దూరి పేరారెడ్డిగారి అధ్యక్షతన కాంగ్రెసు మహాసభ జరిగి ఈక్రింది తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడినవి.

ఈసభకు పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ, పింగళి వెంకటసుబ్బయ్యగార్లు అరుదెంచిరి. సభకు సుమారు 1200 వందలకుపైగా ప్రజలు వచ్చిరి. సభలో తీర్మానములు.

1. ఆంధ్రరాష్ట్ర రై॥ సం॥ వారి జమీను రైతుకనీసపుకోర్కెలు యీసభవారు బలపరచుచున్నారు.

2. జమీందారీకిస్తువాయిదాలను జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రెల్ నాలుగు వాయిదాలుగా మార్చవలసినదిగా తీర్మానించుచున్నారు.

3. యీసంవత్సరం సకాలములో వర్షములేక బీళ్లలో గడ్డిపోయిన లేనికాలములో పాదిరె పెద్దచెరువుకు నీళ్లుత్రాగవచ్చిన మాదాలవారిపాలెం పశువులు 116 కింటిని జమీందారీఉద్యోగస్థులు అక్రమముగా దొడ్డికితోలి రైతులకు నష్టములు కలిగించినందుకు శ్రీవెంకటగిరి జమీందారుగారి అక్రమచర్యను యీసభవారు నిరసించుచున్నారు.

4. వర్షములు కురియకుండా పంటలు లేక ప్రస్తుతము చాలాక్లిష్టపరిస్థితులుగా యున్నవి కాబట్టి ఎస్టేటువారికి లోగడయుండు డిక్రీబాకీల యొగ్జిక్యూషను ప్రస్తుతము రెండు సంవత్సరములవగను కొంత స్థితికలిగేవరకు యీ అరియర్సును నిలపవలసినట్టు స్టేఆర్డరు యివ్వవలసినదిగా కాంగ్రెసు మంత్రులను యీసభవారు కోరుచున్నారు.

5. కాంగ్రెసు రు 0-4-0 చందాదారులను విరివిగా చేర్చవలసినదిగా యీసభవారు తీర్మానించుచున్నారు.

6. రైతులకొరకు సేవజేయుచుండే జమీన్ రైతు పత్రికకు సహాయముచేయవలసినదిగా యీ సభవారు తీర్మానించుచున్నారు.

టంగుటూరి పట్టాభిరామయ్య.

కొక్కిలిగడ్డ

1—9—1937 వ తేది సాయంకాలము 4 గంటలకు కొక్కిలిగడ్డ గ్రామమున మహారాజరాజశ్రీ మమ్మనేని లక్ష్మయ్యగారి అధ్యక్షతను రైతు రంజన సంఘముల యాజమాన్యమున రైతు దినోత్సవము జయప్రదముగా జరుపబడినది. ప్రథమమున గ్రామమంతయును పతాకోత్సవమును ఊరేగింపు జరుపబడెను.

సభకు సుమారు 250 మంది హాజరైరి. తత్సమయమున మహారాజరాజశ్రీ కామ్రేడ్ కోశేశ్వర రాజగోపాలరావు రైతు కష్టమును గురించియు ప్రస్తుత రైతు యువకుల కర్తవ్యమునుగూర్చియు సభాసదుల నానందాబ్ధిలోలలాడించున ఉపన్యసించిరి. తరువాత రైతు కనీసపుకోర్కెలు యేకగ్రీవముగా నామోదింపబడినవి. అంత్యమున అధ్యక్షుడు రైతు కనీసపుకోర్కెలను గూర్చియు, జమీందారులయొక్కయు జమీందారీ గ్రామోద్యోగుల నిరంకుశత్వమునుగూర్చియు గ్రామభోజనములకెల్లరికి విదితమగునట్లు స్పష్టపరచిరి. అంతటసభ రాత్రి 7-10 గంటలకు ముగిసెను.

ఈడ్పుగంటిపరమేశ్వరరావు,
గ్రా. రై. సంఘసెక్రటరి.

దివితాలూకా రైతుసంఘము

నష్టపడుచున్నవారిపై కిస్తుజప్తులు.

దివితాలూకా గొల్లపాలెం, యీరాలచిప్పరుపాలెం, పూటుగూడెం, వాలి, ఉపకాలి, చింతకోళ్ల, కమ్మనమోలు, గణపేశ్వరం, వగైరా గ్రామాదులు గతసంవత్సరం ఉప్పెనవల్ల ఫ్రాక్ పుప్పునీటివల్ల మాగాని మెట్టపైర్లు నాశనమైపోయినవి. యిండ్లు ధ్వంసమైనవి. పశువులు, గొర్రెలమందలు వేలకొలది నాశనమై త్రాగుటకు నీరులేక అల్లాడుచున్నారు. అప్రాంతములో యేప్రజాసేవాసంఘములు లేనందున వారికే సహాయం యేమి జరుగలేదు. వారిపరిస్థితులు చాల అధ్వాన్నముగా ఉన్నవి. చేయుటకు పనిలేదు. కట్టబట్ట, తినుటకు తిండి ఉండుటకు యిల్లు లేవు. యిల్లనిమిత్తమై ప్రభుత్వంవారు యిచ్చిన తాళ్లు తెచ్చుకొనుటకు మార్గము, తహతులేక సకాలంలో తెచ్చుకోలేరి. మెట్టకిస్తు రిమీషన్ పై గ్రామములకు కొద్దిగా శిఫార్సు చేయబడినది. కాని వెంటనే రివిన్యూబోర్డువారు శిఫార్సు అంగీకరించనందున స్థానికాధికారులు చరాస్థి జప్తులుచేసి ఆహార, వ్యవసాయ పరికరములు కొనిపోవుచున్నారని చెప్పుచున్నారు. పైగ్రామములలో నివసించువారు, పల్లెగొల్ల మతరాశి వగైరా కూలిజాతుల వారైయున్నారు. క్రిందటి సం॥ పంటలేకపోవుటయు యీ సంవత్సరం చుట్టు గ్రామములలో కలరావల్ల కూలికిపోవుటకు అధ్యంతరమేర్పడి అన్నంలేక మలమల మాడుచున్నారు. వెంటనే కిస్తురిమీషన్ యిచ్చి కిస్తుజప్తులు నిలిపివేయవలసినదిగ రివిన్యూబోర్డువారికి తంతియివ్వడమైనది. కిస్తు రిమిషన్‌తో చాలదు. పనికల్పించినగాని బ్రతుకుటకు వీలులేదు. ప్రభుత్వమువారు పూనుకొన్నచో యిచట తుంగచాపల పరిశ్రమాలయం స్థాపించి, కొన్ని వందలమందికి జీవనోపాయం కల్గించవచ్చును. మెట్టమాగాణి పైర్లలో పనులు దొరకువరకు మాడిచచ్చిపోవలసివచ్చును కాన యీవిషయమై ప్రభుత్వంవారు వెంటనే జాగ్రత్త తీసుకొనగోరుచు సంఘమువారు వ్రాసిరి.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,
అధ్యక్షుడు.

ఈశ్వర్సు రత్న పురుష లేహ్యము.

శుక్లనష్టము, వీర్యము పలుచబడుట, నరముల బలహీనత, మలబద్ధము, స్వప్నస్ఖలనము, అజీర్ణము, నిస్సత్తువ, తగ్గించి దేహమునకు బలము, కండపుష్టి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి, నరములకు బలము, ఆరోగ్యము వృద్ధిబొందించును.

20 రోజులకు సరిపడు 20 తులముల డబ్బా రు 1—0—0. కేట్లాగు ఉచితము.

ఈశ్వర ఫార్మసీ,
పాలకొల్లు.

ఉచితం! నవా సంజీవి. ఉచితం!!

ఇది కొరుకు చురుకు బట్టంటు సుఖసంకటపు వ్యాధులను హరించుటయేగాక మహాకుష్టువులను హరించుటలో రామబాణం వంటిది. పోష్టు కర్చు 0—2—0 అణా బిళ్లలు పంపవలెను.

యస్. వి. శాస్త్రి అండు కో.,
ముప్పవరం, పెరికేపిపోష్టు,
నెల్లూరు జిల్లా.

"తెలుగులా" బుక్కులు.

ఎస్టేటుల్యాండు ఆక్టు (యినాములఆక్టు) దావాలు, పిటిషనులు, కాలము, తెలుగు పెద్దూళ్లు చేర్చి-	1-4-0
ఋణపరిష్కార చట్టము కొత్తఆక్టు	0-5-0
మోటారుబండ్ల చట్టము	0-6-0
గ్రామకోర్టుల చట్టము 1937 వరకు సవరణలు సివిల్ క్రిమినల్ చేర్చి-	0-8-0
రిజిష్ట్రేషన్ ఆక్టు-	0-12-0
హిందూలా సారాంశము-	0-8-0
ఆస్తిట్రాన్సుఫర్ చట్టము-	0-8-0
ఫ్యాక్టరీ ఆక్టు-	1-0-0
సివిల్ ప్రొసీజరుకోడ్డు (1937 సం॥ సవరణ పేజీలతో 600 లు-	8-8-0

తెలుగులా రిపోర్టులు ప్రతినెల 1,15, తేదులయందు బుక్కులుగా వెలువడును. అన్నిహైకోర్టులు ప్రీవికౌన్సిలు తీర్పులు, కొత్తఆక్టులు వ. వి. లు ప్రకటించబడుచుండును.

సంవత్సరచందా 8-0-0

మేనేజరు,
తెలుగులా జర్నలు ఆఫీసు, నెల్లూరు.



నమ్మకమైన నగల వర్తకులు
గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు

చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కమలముతో నగలు తయారుచేసియివ్వబడును.

నెల్లూరు పర్మనెంటు ఫండు, లిమిటెడ్.

ఈ ఫండు పర్మెనెంటు డిపాజిట్లు క్రింద విధముగ తీసుకొనబడును. ఇతర వివరములు ఫండు ఆఫీసునందు ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

1 సం॥ డిపాజిట్టుకు రు. 100 కి 1 సం॥ వడ్డీ రు 4—0—0.
2 సం॥ డిపాజిట్లకు రు. 100 కి 1 సం॥ వడ్డీ రు 4—8—0.
3 సం॥ అంతకుపైనడిపాజిట్లకు రు 100 కి 1 సం॥ వడ్డీ రు 5—0—0.

బి. ఆదిశేషయ్య,
సెక్రటరీ.

తిరుపతి హాథీరాంజీ మఠోద్యోగస్థుల వింత ప్రవర్తనలు.

కందాడు గ్రామ రైతుల ఖర్మలు

ధరలు తగ్గినందుచేతను పంటలు సరిగా పండనందున శిస్తురేట్లను ఇప్పటి కాలస్థితి ననుసరించి తగ్గించి యేర్పాటు చేయించవలసినదనిన్ని చెరువు, కాలువలు, కలుజు, తూము, వగైరాలను తక్షణమే రిపేరీలు చేయించవలసినదనిన్ని శ్రీ మహంతు వారికి తే 12-2-37 ది ఒక అర్జీని వ్రాసుకొని యుండియున్నాము.

చెరువు రిపేరుచేయించి సుమారు 40 సంవత్సరములు అయియుండెను. రిపేరు చేయించిన సంగతి మాకు తెలియదు. గాని మా పెద్దవాండ్లను విచారించిన వాండ్లకు కూడా తెలియదని చెప్పుచున్నారు. చెరువుకట్ట శిథిలావస్థలోనున్నది కలుజు పూర్తిగా చెడిపోయియున్నది తూము లోనుండి నీర్లు వచ్చుటలేదు. చెరువులోనినీర్లు సంవత్సరమునకు నాలుగుదఫాలు నిండిన గాని అర్ధ పంటయినా పండుటలేదు. చెరువు వగైరాలు రిపేరీలు చేయించమని అనేకదఫాలుగా అర్జీలు వ్రాసుకొనియుండిన్ని లక్ష్యపెట్టుకుండా చేసిన పాపాన పోలేదు.

ఇప్పటికైనా రిపేరీలు చేయించనందున యీ సంవత్సరం ఆకాస్తయైనా పొత్తుగా పండలేదు.

తర్వాత యీ 1346 ఫసలీకి శాశ్వతముగా రు 1-0-0, 0-6-0 వంతున నయినా శిస్తు రిమిషన్ యిప్పించుతూ 1347 ఫసలీకి కాలానుగుణ్యముగా శిస్తులు తగ్గించుచూ పట్టాలు యిప్పించవలసినదిగానున్ను, చెరువు, కాలువలు, కలుజు, వగైరాలు రిపేరుచేయనందున పైరుపండలేదనిన్ని త్వరగా ప్రత్యుత్తరువు దయచేయించవలసినదిగా తే 29-8-37 ది మరియొక అర్జీని శ్రీ శ్రీ మహంతువారికి వ్రాసుకొనియున్నాము.

అందుపై మఠంయిలాకా గుమాస్తా శ్రీ కృష్ణమాచార్యులువారు మా గ్రామం శిస్తుకనూలుకు దయచేసినప్పుడు రు 1-0-0, 0-4-0 రిమిషన్ యిస్తామనిన్ని చెరువులు వగైరాలు త్వరగా రిపేరీలు చేయించుతామనిన్ని రిమిషన్ రు కి 0-4-0 పోను తతిమ శిస్తులు చెల్లించివేయవలెననిన్ని చెప్పి పోయియున్నారు.

తర్వాత రు 1 కి 0-2-0 రిమిషన్ పోను తతిమ శిస్తులు పూర్తిగా చెల్లించివేయవలెననిన్ని మనేజరుకి ప్రత్యుత్తరువు పంపినట్లున్ను వారు అందుకు తృప్తిపడి శిస్తులు చెల్లించమని రైతులకు చెప్పినారు. అందుకు మేము రు 1 కి 0-6-0 రిమిషనుకు తక్కువగాయిస్తే చాలదు, మేము చెల్లించజాలమని చెప్పినాము. అందుపై సదరు యిలాకా అలత్తాయిషిర్కా రివిన్యూ ఇన్స్పెక్టరు వారు శ్రీ జానకిరాంపిళ్లెగారు మా గ్రామం దయచేసి అధికారివారికి చాలా మనస్సంకటముగా యున్నదనిన్ని రు 1 కి 0-3-0 వంతున రిమిషనుకు ఒప్పుకోవలెననిన్ని ఆవిధముగా శిఫారసు చేస్తాననిన్ని రైతులకు శెలవిచ్చినారు.

అందుపై రైతులు రు 1 కి 0-6-0 వంతున మజరా యివ్వవలసినట్లు వ్రాసుకొనియున్నాము. యీ ఫసలీకి రు 1 కి 0-4-0 వంతుననైనా యిస్తే నిల్వశిస్తులు పూర్తిగా చెల్లించివేస్తామనిన్ని పైఫసలీ మొదలు శిస్తులు కాలానుగుణ్యముగా పట్టాలలోనే తగ్గించి పట్టాలు యిప్పించవలసినట్లున్ను తే 17-7-37 దిన మ రా రా శ్రీ రివిన్యూ ఇన్స్పెక్టరువారికి ఒప్పుదలస్టేటుమెంటు వ్రాసి యిచ్చియున్నాము. తర్వాత యిప్పటికి రు 1 కి 0-3-0 వంతున శిస్తురిమిషన్ ప్రత్యుత్తరువు దయచేసినారు. సదరు రిమిషన్ చాలదు. రు 1 కి 0-4-0 వంతుననైనా రిమిషన్ ప్రత్యుత్తరువు దయచేయవలసినదని కోరుచున్నాము. చెరువు, కలుజు, కాలువలు, తూము, వగైరాలు తక్షణమే రిపేరు చేయనందున యీసంవత్సరం పైరు పొత్తుగా పండలేదు. కావున త్వరగా రిపేరీలు ప్రారంభింపవలసినదిగా ప్రార్థించుచున్నాము. యికనైనా సదరు రు 1 కి 0-4-0 లు రిమిషన్ యిప్పించుతూ త్వరగా రిపేరీలు ప్రారంభించెదరో పైర్లు యెండబెట్టించెదరో చూడవలసియున్నది.

రైతు దండుయాత్రలయందు మహాసభాపులు యీ గ్రామ చెరువు, కాల్వ వగైరాలున్న, రైతుల కష్టములున్ను మోసినందున యీ రీతి రైతులు యేవిధముగా జీవించగలరో వారికే తెలియవలసియున్నది.

యీకథ యీవిధముగా యుండగా, మా గ్రామంలో కొడవరి, రాగి, శనగ, వగైరా పైర్లు కొందరికి పూర్తిగా యెండిపోయి, తనిఖీచేసి పూర్తిగా శిస్తులు మజరా ఇప్పించవలసినదనిన్ని తనిఖీచేయించి త్వరగా ప్రత్యుత్తరువులు యిప్పించమనిన్ని వ్రాసుకొనియుండినాము. తర్వాత సదరు యిలాకా పుద్యోగస్థులు తనిఖీచేసి యెండిపోయినట్లు తెలుసుకొని అడంగల్ వగైరాలలో యెండిపోయినదని వ్రాసిపోయియున్నారు.

కడకు ఈదినమునకు, ఒకరైతుకు గ్రామోద్యోగస్థుల యెండార్సుమెంటు ఆలస్యముగా అఫీసుకు చేరనదని, అందువల్ల సదరు మజరా ఇవ్వబడదనిన్ని, మరియొకరికి జనరల్ మజరా వ్రాయబడితేనే రు 1 కి 0-3-0 వంతున ఇచ్చియున్నాముగాన యీపాటి మజరా ఇవ్వబడదనిన్ని ప్రత్యుత్తరువులు చేసినారు.

యిది యేమిన్యాయమో పాఠకమహాశయులు చిత్తగించండి. కాస్తపండిన రైతుకున్ను పూర్తిగా యెండిన రైతుకున్ను యేమిసంబంధమో చిత్తగించండి.

లే. గురవారెడ్డి.

కృష్ణాజిల్లా రైతుసంఘము

తిరువూరు తాలూకాలో

మొఖాసాదార్ల దుండగాలు.

కృష్ణాజిల్లా తిరువూరుతాలూకా, చాట్రాయి గ్రామములో కొన్ని దినములనుండి యెడ్లకట్టుకొని వ్యవసాయంచేసుకొని జీవించుచూ పొట్టపోసుకొనేక అడవిలోను, బీళ్లలోను పశువులు, గొర్రెలు వగైరాలు తిరుగుతుంటే వ్యవసాయపు ముట్లకొరకు, కట్టుబడి అవసరములకున్న, కావలసిన కంప కట్టె వగైరాలు తెచ్చుకొనుటకున్ను, పాకలు రైతులు ఆచారముగా అనుభవించుచున్నట్లున్ను, యిట్లుండగా ఆ గ్రామ మొఖాసాదార్లు రైతులపశువులు మేయటకువచ్చిన కోటకే బలవంతముగా తోలుకొనిపోయి దివాణములలో కట్టివేసి, మేతవేయక మాడ్చుచున్నట్లున్ను, మొఖాసాదార్లు వారియొక్క పశువులచే రైతుల యొక్క మొక్కజొన్న వగైరా పైరుల మేపి పాడుచేయించుచున్నట్లున్ను, రైతులు తమ పొలములను పశువులనుండి కాపాడుకొనుటకు గాను అడవినుండి కంప తెచ్చుకోనీయుటలేదనియు, రైతుల పశువులు మేతలేక మాడుచున్నవనియు, రైతుల పశువులచే మొఖాసాదార్లు వారిపొలములకు పెంటకొట్టవలసని రైతులను వాగ్దానముల చేయ బలవంత పెట్టుచున్నారనియు, అట్లుచేయ నిరాకరించినచో గ్రామములో నుండి వెళ్లిపొమ్మని దుర్భాషలాడుచూ, కొట్టబోవుచున్నారనియు, మరియు మొఖాసాదార్లభూముల వ్యవసాయమునకు రైతులయొద్దను, నాగళ్లను బలవంతముగా తీసుకొని పోవుచున్నారనియు, మెట్టశిస్తు లోగడ యకరం 1-కి రు 0-8-0 లు అయివుండగా రైతులు నూతులు త్రవ్వించుకొని పొగాకుపండించుకొన్నందున యిప్పుడు యకరం 1-కి రు 21-0-0 లు శిస్తు వసూలుచేయుచు రసీదులు యివ్వడములేదనియు మొఖాసాదార్లతో రైతులు తమ యిక్కట్లను గురించి చెప్పుకొనగా గత ఫిబ్రవరి నెలలో కాంగ్రెసుకు వోటిచ్చినందుకు మీరిట్లనుభవించవలసినదేనని మొఖాసాదార్లు జవాబిచ్చినట్లును ఆ గ్రామ రైతులు మాకు తెలియజేయుచున్నారు.

సుంకర సూర్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి.

పొదిలి దర్శి తాలూకాల రైతుదండు కార్యక్రమము.

ఈనెల 15 తేది దర్శి తాలూకాలో బయలుదేరి యీక్రింది కార్యక్రమము ననుసరించి 23 తేది సాయంకాలము ఆంధ్రరాష్ట్ర రైతుయాత్ర సంఘమువారిని కలుసుకొనెదరు. కందుకూరు డివిజన్ రైతులయొక్క కష్ట, నిష్టూరములను గురించియు, రైతుకనీసపు కోర్కెలను గురించియు అర్జీలను సమర్పించుదురు. కాన డివిజన్ రైతులెల్లరును యీ రైతుయాత్రికులకు వారివారి గ్రామములలో కార్యక్రమమునకు తగు సహాయము చేయగోరుచున్నాము.

—౦ కార్యక్రమము. ౦—

తే 15-9-37 ది తాళ్లూరు దర్శి తాలూకా బయలుదేరుట.

16-9-37 ఉ॥ లక్కవరం
సాయంత్రము తళ్లపల్లి పొదిలి తాలూకా
17-9-37 ఉ॥ పొదిలి
సాయంత్రము మాదనగుంట
18-9-37 ఉ॥ రామాపురం, మంగాపురం, మునగపాడు
సాయంత్రము కొండాయపాలెం
19-9-37 ఉ॥ కొద్దవరం
సాయంత్రము చిన్నారికట్ల, పెద్దారికట్ల
20-9-37 ఉ॥ కనిగిరి
రాత్రికి బహిరంగసభ.
21-9-37 ఉ॥ అలవలపాడు.
సాయంత్రము బోదనంపాడు అగ్రహారం
22-9-37 ఉ॥ పొన్నలూరు (కందుకూరు తాలూకా)
సాయంత్రము కలవకూరు
23-9-37 ఉ॥ సింగరాయకొండ
రాత్రి బహిరంగసభ

వ. రా:— పైకార్యక్రమము ననుసరించి ఆయా చోట్లలో ఉపన్యాసములు చుట్టుపట్ల గ్రామముల రైతులవద్దనుంచి అర్జీలుతీసుకొనుట రైతులతో సంప్రదించుటలు జరుగును.

పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ
అధ్యక్షుడు.

ఇండియన్ మ్యూచుయల్ లైఫ్ అస్సోసియేషన్, లిమిటెడ్ (1926.)

(౦)

హెడ్ ఆఫీసు: ట్రిప్లికేను, మద్రాసు.

రెండు మతాపులకు లాభము పంచిపెట్టబడెను.

ప్రస్తుత బోనసు: ఎండౌమెంటు సాలు 1 కి రు 12, హోల్ లైఫ్ ఒకటికి రు. 15.

ఈ సంవత్సరము మూడవ మతాపు జరుగును. పూర్వముకన్నను యెక్కువ బోనసు యిచ్చుటకు అవకాశముకలదు. మ్యూచుయల్ కంపెనిలోనే పాలసీలను తీసుకొనుటమంచిది.

డైరెక్టర్లు.

సర్. వేపా రామేశంగారు, రిటైర్డు హైకోర్టు జడ్జి.
దీ॥బ॥ ఎ. వి. రామలింగ అయ్యర్, రిటైర్డు చీఫ్ ఇంజనీరు.
రా॥బ॥ కె. బలరామ అయ్యర్, రిటైర్డు అకౌంటెంటు జనరల్.
దీ॥బ॥ సి.యస్. రత్నసభాపతి మొదలియార్, అవర్ గల్.
టి. యస్. నారాయణస్వామిగారు, అసిస్టెంటు కెమిస్ట్, మద్రాసు బకింగ్ హామ్ మిల్సు.
సి. యమ్. శ్రీనివాసన్ గారు, బి.ఏ.,బి.ఎల్. (ఎక్స్ ఆఫిషియో)

జనరల్ సెక్రటరీ:
సి. యమ్. శ్రీనివాసన్ బి.ఏ.,బి.యల్.

బ్రాంచి ఆఫీసులు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, రాజమండ్రి, మధుర,

ఏజంట్లు కావలెను:— నెల్లూరులో చీఫ్ యేజంటు- మిట్టకోడ్రి కృష్ణస్వామి నాయుడు బి. ఏ గారు, ఆచారివీధి, నెల్లూరు, వ్రాయుకొనవలెను.

జమీన్ రైతు

1 వ పేజీ తరువాయి.

యు, రెవిన్యూ శాఖాధికారులు విమయమున ఇప్పటి కంటె స్పష్టముగు నిబంధనల చేర్చవలసియున్నదనియు తెల్పిరి.

లక్ష్మీనారాయణ స్వామి నాయుడుగారు మాట్లాడుచు తమ ప్రాంతీయములలో జమీన్ గ్రామాలలో రైతులు ఎకరము ఒకటికి రు 1 కి రు 50, 60 చొప్పున భూమి శిస్తులు చెల్లించుచున్నారనియు ప్రక్క నున్న రైత్వారీ గ్రామాలలో శిస్తులు రు 18, 14 కంటె అధికముగ లేదనియు, జమీన్ రైతు లీ శిస్తు భారముకల్ల పంటనంతయు శిస్తుకు చెల్లించి నిరాధారులై ఉల్లాడుచున్నారనియు, జాయింటు పట్టాలు భూములు కష్టసాధ్యములనియు, ఇర్రిగేషన్ ఏర్పాటులు జమీందారుల చేతులలో నుండ రాదనియు, కొత బయిల్లన్నియు, జమీందారు స్వాధీనమున నుండుటచే రైతులు పశువులు మేతకొరకు చాల కష్టముగా బాధపడుచున్నారనియు తెలిపిరి.

ఎమర్సలరు గారు ప్రకాశంగారు ప్రత్యుత్తర మిచ్చుచు శాసన సభలో కావలసినంత మంది జమీందారుల ప్రతినిధులు, రైతుల ప్రతినిధులు కలరనియు, అనుభవజ్ఞులగు న్యాయవేత్తలు గలరనియు, శాసనసభ్యులు కాని వారి కొరకు ప్రవేశ సరము లేదనియు తెలిపిరి.

తీర్మానము వ్యతిరేకంలేకనే ఆమోదింప బడెను. బి. నారాయణస్వామి, వి. వి. జోగయ్య ఎ. రంగస్వామి అయ్యంగార్లు కవున్సిలునుండి విచారణసంఘ సభ్యులుగ ఎన్నుకొనబడిరి.

వెంకటగిరి దివాణము.

పట్టాభిషేకానికో విజయనగర మహారాజుగారి శిలావిగ్రహానికో గాని గ్రామాలమీద దండుచున్నారు దండుగో, ధర్మమో, అదట్లాపెంచండి; డివిన్యూయిన్ స్పెక్టరు పుత్రికావివాహానికి కూడా అత్తివరం ప్రాంతారణ్యయులు చందాలు దర్శాలా? రామ! రామ!!

*　　*　　*

విన్నమాలలో గతసంవత్సరం పత్తువరు జేలగ వల్లినారు; వకాలంలో వర్షంలేక చెడిపోయినదానికి శిస్తు ఎగిరి పోయినాదిపోయింది. దీన్ని రెండోసారి క్రింద అవ్వాయింది అర్థపిస్తు చార్జీచేసిరి. దివాంజీగారూ! దీన్ని న్యాయమే నంటారా?

*　　*　　*

దివానుగారూ! తమరు కొత్తగా ఆడిటర్ను ఏర్పాటుచేశారట నే! శ్రీమాన్ వేదాంతాచార్యులవారి అకౌంట్సునుకూడ తణిఖీచేయిస్తారా?

—ఒక రైతు

నెల్లూరు జిల్లా యువజన మహాసభ.

పై జిల్లా మహాసభ యీ నెలాఖరున నెల్లూరులో జరుగును జిల్లాలోని యువజన సభ్యులు మహాసభ జయప్రదముగ జరుగుటకు తోడ్పడవలెనని ప్రార్థించుచున్నాను.

రావి ఆదిశేషయ్య,
కార్యదర్శి.

నెల్లూరు మునిసిపల్ కవున్సిల్ సమావేశము

నెల్లూరు మునిసిపల్ కవున్సిలు సాధారణ సమావేశం 17 తేది సాయంత్రం ఛేర్మనుగారి అధ్యక్షతన జరిగెను.

ఆగష్టునెల మైలుకూలీల బిల్లు రు 120 లపై తీవ్రచర్చ జరిగెను. కొందరు కూలీలు గతనెల 21, 32 తేదులలో మెక్‌లీన్ రోడ్డులో పనిచేసిరనియు, ఆ విషయము తెలుపబడక రైల్వే ఫీడరు రోడ్డులో అందరు కూలీలు పనిచేసిరని రుజుస్టు చేయుచున్నట్లు ఆక్షేపణీయమని ఖాజా మొహిద్దీన్ సాహెబుగారు తెలిపిరి. వార్డు కవున్సిలరు ఆగష్టు నెలలో రైల్వే ఫీడరు రోడ్డులో మైలుకూలీలు తృప్తికరంగా తారుపని చేసిరేగాని, ఎంతమంది ఎన్నిదినాలు చేసిన విషయం గురించి విపులంగా లేదనియు, అందువలన వార్డు కవున్సిలరు సమగ్రమైన సర్టిఫికేటుకొరకు రుజుస్టు మేటును పంపవలెనని విశ్వనాథరావుగారు తెలిపిరి. ఈసూచనను కవున్సిలువారు ఆమోదించి తీర్మానముగావించిరి.

(2) టౌనులో వ్యభిచార నిర్మూలనచట్టం ప్రవేశపెట్టమని ప్రభుత్వంవారిని కోరిరి.

(3) మునిసిపాలిటీలోనికి బరువులను తీసికొనవచ్చు బండ్లపై ½ టన్నుకు 0-1-0, టన్నుకు 0-2-0, 1½ టన్నుకు 0-3-0 వంతున రుసుము వసూలుచేయవలెనని తీర్మానించిరి.

(4) పాయిఖానాలులేని యిండ్లు, గోట్లమీద దొడ్డిపన్ను వసూలుచేయకూడదని పెనుబోలు సుబ్బయ్యశెట్టిగారి తీర్మానము ఛేర్మనుగారి కాస్టింగుఓటుతో ఓడిపోయెను.

(5) ఇంటిటాక్సులనుబట్టి కొళాయీలు యిచ్చుపద్ధతి తొలగించిరి.

(6) మద్రాసుప్రభుత్వ స్థానికశాఖామంత్రి గా॥ బి. గోపాలరెడ్డిగారిని 'Freedom of citizenship of Nellore Town" ఇవ్వవలసినదిగా యిచ్చుకొనుటకు తీర్మానించిరి.

(7) ఆఫీసు వుపయోగార్థము జమీన్ రైతు పత్రికను తెప్పించవలెననిరి.

(8) మునిసిపల్ పాఠశాలలో ప్రార్థనాపుస్తకముగ భగవద్గీతను ప్రవేశపెట్టవలెనని పి. వి. సుబ్బయ్యశెట్టిగారి తీర్మానము ఆమోదించబడెను.

అడ్మినిస్ట్రేషన్ రిపోర్టు:
కలెక్టరుగారి రిమార్కులు

(9) ట్రంకురోడ్డులో కొన్నిభాగాలు చాల అబంధరస్థితిలో నున్నవనియు, యితర రోడ్లు బాగాలేవని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రిపోర్టులోనే కలదనియు కలెక్టరుగారు రిమార్కు చేసిరి. ఈవిషయమై ఇంజనీరుగారి రిపోర్టులో కూడ కలెక్టరుగారి రిమార్కులు కవున్సిలువారి ఎదుట పెట్టవలెనని తీర్మానము గావించబడెను.

(11) ఆస్పత్రీ ఆసుపత్రిపై లేడీ డాక్టరు యేమాత్రం తృప్తికరంగా లేదనియు, ఛేర్మను, కమీషనరు గారలు తరుచుగ పరీక్షించి యుండవలెననియు కలెక్టరుగారు రిమార్కు చేసిరి. ఆసుపత్రి పర్మనెంటు లేడీడాక్టరు మాథ్యూస్ గారు సస్పెండు చేయబడి వ్యవహారం కచేరీలలో నుండుటచేత యీవిషయమై చర్చచేయుట భావ్యము కాదనిరి.

—స్వకీయ విలేఖరి.


నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధానివారిణి.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల పారదోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No 15 of 1937.

Madras O. S. No. 565 of 1935

K. H. Chambers　　వాది.

4. యల్లసిరి వెంకురెడ్డి
5. ఆ. సుబ్బరామిరెడ్డి
మైనరు అయినందున గార్డియన్ తల్లి పెంచలమ్మ
} ప్రతివాదులు

యీ నెంబరున వాది ప్రతివాదుల మీద పొందివున్న డిక్రీ బాకీకి 4, 5 ప్రతివాదుల తాలూకు స్థిరాస్తిని జప్తిచేయించి యేలంవేయ వలెనందుకు 4, 5 ప్రతివాదులకు యేలం నోటీసులకు గాను తే 9-10-37దికి వాయిదా వేసినారు. ఆరోజున పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై తమ తమల ఆక్షేపణలను తెలుపుకోవలసినది.

కాశికాల రామారావు,
వాదిప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

I. A. No. 1148 of 1936

O. S. No. 184 of 1936

నాకలపాటి రామిరెడ్డి:—　　వాది

ఎదిరి

8 పాతపాటి చెంచు వెంకట కృష్ణయ్య వగైరా:— } ప్రతివాదులు

ఈ నెంబరులో అడుమానం ప్రిలిమినరీ డిక్రీని బట్టి ఫైనల్ డిక్రీ దయచేయించవలసినదిగా వాది ఈపిటిషను దాఖలు చేయించియున్నారు. ఇందులో 8 వ ప్రతివాదికి నోటీసు జారీ నిమిత్తం తే 27—9—1937 ది వాటికి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణయున్నయెడల పై వాయిదానాడు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానము చేయబడును.

నెల్లూరు
17—9—37 } నేలనూతల సుబ్బరాయుడు
వాది అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 474/24 రు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరువారు— వాది

ఎదిరి

2. జడి వెంకట్రామా
కాటేపల్లి, ఉదయగిరి తా॥ } ప్రతివాది.

నిరుగయిరాలమీద పొత్తూరు సుబ్బయ్య పొందియుండే డిక్రీ సదరు సుబ్బయ్య యిన్‌సాల్‌వెంటైనందున ఆస్తి వెస్టుకాబడిన అఫిషియల్ రిసీవరువారు వారంటు అమలుజరుపమని దరఖాస్తు పెట్టియున్నారు. నోటీసునిమిత్తం తే 1-10-37 దికి వాయిదా వేసియున్నారు. వాయిదాలో 10 గంటలకు కోర్టుకు హాజరై నిరుగల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేనియెడల పరోక్షమందు విచారించి ఆ..లకు ఉత్తరువు ఇవ్వబడును.

యం. వెంకటనారాయణయ్య,
వాది ప్లీడరు.

Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, 92 Danduvari St Nellore.